
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 19, డిసెంబర్ 2025 16 పేజీలు


## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తాం

16లో...






# మెజారిటీ పంచాయతీల్లో హవా

2 లో..

- అధికార పార్టీ శ్రేణుల్లో జోష్
- ఏకగ్రీవాల్లో సైతం కాంగ్రెస్ దే పై చేయి
- ఫలించిన వ్యూహాలతో ఆశించిన ఫలితాలు
- ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు
- ఈనెల 22న కొలువు ధీరనున్న కొత్త పాలకవర్గాలు

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

గామపంచాయతీ ఎన్నికలు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. ఒకటి రెండు స్వల్ప ఘటనలు మినహాయిస్తే ఎన్నికలు సవ్యంగా జరిగాయి. జిల్లా కలెక్టర్లు, జిల్లా పరిశీలకులు, ఎస్పీలు అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉంటూ ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ఎన్నికల సంఘం జారీచేసిన ఆదేశాలను పాటిస్తూ సమర్థవంతంగా అమలు చేసి ఎన్నికల నిర్వహణను ప్రశాంతంగా ముగించారు.




# కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు



- ఢిల్లీకి మూటలు మోయడమే రేవంత్ పని
- తులం బంగారం కాదు పుస్తెల తాడు కూడా రేవంత్ ఎత్తకపోతాడు
- జనవరిలోనే కమిటీలు, సభ్యత్వాల నమోదు ,శిక్షణ కార్యక్రమాలు
- మూడు ఫీట్ల రేవంత్ 30 ఫీట్ల డైలాగులు
- సర్పంచ్ ల గెలుపు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చింది
- సర్పంచులు అధైర్య పడొద్దు ..
- బిఆర్ఎస్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్



2 లో..

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

16లో...

# నిర్లక్ష్యం వహిస్తే సహించం

## 82 మందికి షోకాజు నోటీసులు జారీ

### జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో విధుల నిర్వహణలో నిరక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై జిల్లా కలెక్టర్ హనుమంత రావు కఠిన చర్యలు తీసుకున్నారు. గురువారం కలెక్టర్ మూడు గంటలపాటు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.విధులకు సమయానికి హాజరుకాని 63 మంది సిబ్బందికి, పూర్తిగా గైర్హాజరైన 19 మందికి మొత్తం 82 మందిపై షోకాజు నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.



# మెజారిటీ పంచాయతీల్లో పాగా

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

గ్రామపంచాయతీ ఎన్నికలు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. ఒకటి రెండు స్వల్ప ఘటనలు మినహాయిస్తే ఎన్నికలు సవ్యంగా జరిగాయి. జిల్లా కలెక్టర్లు, జిల్లా పరిశీలకులు, ఎస్పీలు అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉంటూ ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ఎన్నికల సంఘం జారీచేసిన ఆదేశాలను పాటిస్తూ సమర్థవంతంగా అమలు చేసి ఎన్నికల నిర్వహణను ప్రశాంతంగా ముగించారు. సూర్యాపేట జిల్లాలో నూతనకల్ మండలంలో ఒకటి రెండు చోట్ల ఘర్షణలు తప్ప మరెక్కడ ఘర్షణలు చోటు చేసుకోకుండా ఎన్నికలు మూడు విడతలు ప్రశాంతంగా జరిగాయి. డిసెంబర్ 11న మొదటి విడత, 14న రెండవ విడత, 17న మూడవ విడత పోలింగ్ నిర్వహించి వెంటనే ఫలితాలను ప్రకటించి ఉపసర్పంచ్ ల ఎన్నిక నిర్వహించారు. ఈసారి మాత్రం భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూశారు. పోలీస్ శాఖ అధికారులు ఈ విషయంలో సక్సెస్ అయ్యారు. జిల్లా కలెక్టర్లు కూడా ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షి స్తూ తగిన సూచనలు సలహాలు ఇస్తూ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ మెజార్టీ సర్పంచుల స్థానాలను వార్డు సభ్యుల స్థానాలను కైవసం చేసుకుంది. పలుచోట్ల స్వతంత్ర అభ్యర్థులు, రెబల్ అభ్యర్థులు తమ సత్తా చాటారు. అయినప్పటికీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెజార్టీ సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది. ఆయా గ్రామాల్లో పార్టీ పాగా వేసింది. ఏకగ్రీవాల విషయానికి వస్తే అందులో కూడా మెజార్టీ సర్పంచుల స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొదటి విడతలో సూర్యాపేట జిల్లాలో 159 గ్రామాల సర్పంచుల స్థానాలకు మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పాగా వేసింది. భారత రాష్ట్ర సమితి రెండవ స్థానానికి పరిమితమైంది. బిజెపి గ్రామాలలో అంతగా పుంజుకోలేదని ఫలితాలు రుజువు చేశాయి. నల్లగొండ జిల్లాలో 318 సర్పంచ్ల స్థానాలకు మొదటి విడతలో పోలింగ్ జరగగా మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ గెలుచుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 153 సర్పంచ్ల స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. అక్కడ కూడా కాంగ్రెస్ తన సత్తా చాటుకుంది. రెండో విడతలో సూర్యాపేట జిల్లాలో 181 సర్పంచుల స్థానాలకు నల్లగొండ జిల్లాలో 282 సర్పంచుల స్థానాలకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 150 సర్పంచుల స్థానాలకు ఎన్నికలు జరగగా మొదటి స్థానాన్ని కాంగ్రెస్ ఆక్రమించగా భారత రాష్ట్ర సమితి రెండవ స్థానానికి పరిమితమైంది. మూడవ విడతలో సూర్యాపేట జిల్లాలో 146, నల్లగొండ జిల్లాలో 269 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగగా ఏకగ్రీవాలు కలుపుకొని కాంగ్రెస్ మెజార్టీ స్థానాలను గెలుచుకుంది. మూడో విడతలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాలోని ఏడు మండలాలలో కాంగ్రెస్ ఏకగ్రీవాలను కలుపుకొని 103 సర్పంచుల స్థానాలను గెలుచుకోగా భారత రాష్ట్ర సమితి 34 స్థానాలను ఇతరులు 9 స్థానాలను గెలుచుకున్నారు. నల్లగొండ జిల్లాలో 269 సర్పంచ్ స్థానాలకు మూడవ విడతలో ఎన్నికలు జరగగా ఏకగ్రీవాలను కలుపుకొని కాంగ్రెస్ 178 భారత రాష్ట్ర సమితి 58 భారతీయ జనతా పార్టీ రెండు చోట్ల ఇతరులు 31 సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 124 స్థానాలకు గాను మూడో విడతలో కాంగ్రెస్ 71 భారత రాష్ట్ర సమితి 37 భారతీయ జనతా పార్టీ 7 ఇతరులు తొమ్మిది సర్పంచుల స్థానాలను గెల్చుకున్నారు. మూడవ విడతలోసూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలు ఉండగా మెజార్టీ సర్పంచుల స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగిరింది. రాష్ట్ర మంత్రులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అధికార పార్టీ ఎంపీలు శాసనసభ్యులు ఎమ్మెల్సీలు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు నిరంతరం శ్రమించి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలు ఓట్లు వేసేలా కృషి చేశారు. అధికార పార్టీ శ్రేణుల వ్యూహాలు ఫలించాయి. దీంతో ఆశించిన ఫలితాలను సాధించారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యపడుతుందని ఓటర్లకు వివరించారు. రుణమాఫీ, రైతు భరోసా తదితర పథకాలతో పాటు ఆరు గ్యారెంటీ ల అమలుపై ప్రజలకు వివరించి అర్హులందరికీ పథకాలు వర్తించేలా చేస్తామని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈనెల 6న దేవరకొండలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో పాల్గొని ప్రసంగించడం కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపింది. సదరు ప్రభావం మూడో విడత ఫలితాలు స్పష్టం చేశాయి. కాగా భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేస్తూ తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. టిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రజలను నమ్మబలికారు. అయినప్పటికీ ఓటర్లు కాంగ్రెస్కే పట్టం కట్టారు. వామపక్షాలు బలంగా ఉన్న గ్రామాలలో అధికార పార్టీకి మద్దతు తెలిపారు. కొన్నిచోట్ల వామపక్షాలు అధికార పార్టీ మద్దతు తీసుకున్నారు. బిజెపి అభ్యర్థులు గ్రామాల్లో ఒంటరిగా పోటీ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచార సమయంలో ప్రజలకు వివరించారు. అయినప్పటికీ ప్రజలు ఆదరించలేదు. ఓటింగ్ శాతం కూడా గ్రామాల్లో బిజెపికి ఆశించిన స్థాయిలో రాలేదు. అన్ని గ్రామాలలో పోటీ చేసేందుకు అభ్యర్థులు ముందుకు రావడం గమనించదగ్గ విషయం. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీల గాను 52 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా 434 గ్రామపంచాయతీలలో మూడు దశల్లో పోలింగ్ నిర్వహించారు. మూడు విడతలుగా జరిగిన పోలింగ్లో పురుషులు 89.72!! మహిళలు 89.30!! ఇతరులు 75!! తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడు దశల్లో 6,56,981 మంది ఓటర్లకు గాను 5,88,062 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొని 89.50 శాతం పోలింగ్ నమోదు చేశారు. 2019లో జరిగిన పోలింగ్ పరిశీలిస్తే ఈసారి 3.1!! పోలింగ్ తగ్గింది. ఈసారి మహిళలు ఎక్కువగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈనెల 22న కొత్త సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. రెండు సంవత్సరాల పాటు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామ పంచాయతీలలో కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. ఇక గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించే అవకాశాలు వచ్చాయి. కొత్త పాలకవర్గాలు అత్యంత ఉత్సాహంతో అభివృద్ధిపై దృష్టి సాధించేందుకు కృషి చేయనున్నారు

# కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో రాజకీయ విలువలు క్షీ ణిస్తున్నాయని, రాజ్యాంగబద్ధ పదవులను సైతం రాజకీయ లాభాల కోసం వాడుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. స్పీకర్‌ను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఉపసర్పంచ్ ల ,వార్డు సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన ,సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య సంప్రదాయాలు పక్కకు నెట్టబడ్డాయని వ్యాఖ్యానించారు. పాలిచ్చే బర్రెను వదిలేసి, దున్నపోతును తెచ్చుకున్నట్లుగా కాంగ్రెస్ పాలన ఉందని ఆయన ఎద్దేవా చేశారు .రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టి ఢిల్లీ పెద్దలకు సేవ చేయడమే ముఖ్యలక్ష్య ్యంగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై వ్యక్తిగతంగా విమర్శల దాడి చేస్తూ, తులం బంగారం సంగతి అటుంచితే, పుస్తెల తాడు కూడా ఎత్తలేని నాయకత్వం రాష్ట్రాన్ని ఎలా నడిపిస్తుంది? మూడు ఫీట్ల రేవంత్‌కు ముప్పై ఫీట్ల డైలాగులు తప్ప, పనిలో మాత్రం శూన్యం” అంటూ వ్యాఖ్యానించారు. ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన కేటీఆర్, సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు పార్టీకి వెయ్యి ఏనుగుల బలం ఇచ్చిందని,గ్రామస్థాయి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని తెలిపారు. ఈ ఫలితాలు భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు దిశానిర్దేశం చేస్తాయని అభిప్రాయపడ్డారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కూడా కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. “జనవరి నెలలోనే పార్టీ కమిటీల పునర్నిర్మాణం, సభ్యత్వ నమోదు, క్యాడర్‌కు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో సర్పంచులపై ఒత్తిళ్లు, వేధింపులు పెరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో, “బీఆర్ఎస్ తరఫున జిల్లా స్థాయిలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని, సర్పంచులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నా రు. పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామ పాలనలో బీఆర్ఎస్ ప్రజాపక్షాన నిలబడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలపై నిరంతరం పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి బూడిద బిక్షమయ్య గౌడ్, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ,చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, టేస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, నాయకులు కర్నే ప్రభాకర్, క్యామ మల్లేశం ,దూదిమెట్ల బాలరాజు యాదవ్ చింతల వెంకటేశ్వర్ రెడ్డి , మహమ్మద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# అడ్డగోలుగా ఔషధ వ్యాపారం.

**ఫిజీషియన్ శాంపిళ్లు, కాలం చెల్లిన మందుల విక్రయాలు.**

**ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు.**

**నామమాత్రంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు.**

**షాపుల్లో బినామీల దందా..**

**కానరాని ఫార్మసిస్టురోగుల ప్రాణాలతో చెలగాటం.........**

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

జిల్లాలో ఔషధ వ్యాపారం ప్రమాదకర మలుపు తిరుగుతోంది. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు అమ్మడం సాధారణమైపోయింది. చిన్న జ్వరమని, తలనొప్పని, దగ్గని చెప్పగానే యాంటీబయోటిక్స్ నుంచి శక్తివంతమైన స్టెరాయిడ్ల వరకు కౌంటర్‌పైకి వచ్చేస్తున్నాయి. చట్టాలు ఉన్నా అమలు కనిపించడంలేదు. నియంత్రణలేని ఈ అడ్డగోలు వ్యవహారం చివరికి రోగుల ప్రాణాలతో చెలగాటంగా మారింది.....

ప్రిస్క్రిప్షన్ అంటే లెక్కే లేదు...

డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం షెడ్యూల్ ‘హెచ్’, ‘హెచ్–1’, ‘ఎక్స్’ కేటగిరీలకు చెందిన మందులు తప్పనిసరిగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌తోనే విక్రయించాలి. కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. జిల్లాలోని అనేక మెడికల్ షాపుల్లో ప్రిస్క్రిప్షన్ అడగకుండానే యాంటీబయోటిక్స్, బీపీ, షుగర్, నిద్ర మాత్రలు కూడా ఇచ్చేస్తున్నారు. “ఇదే మందు గతసారి వాడా” అన్న ఒక్క మాటతోనే మందుల ప్యాకెట్ చేతిలో పెట్టేస్తుండటం ఆందోళనకరం.....

ఫిజీషియన్ శాంపిళ్ల బహిరంగ విక్రయాలు....

‘నాట్ ఫర్ సేల్’ అని ముద్రించిన ఫిజీషియన్ శాంపిళ్లు మెడికల్ షాపుల షెల్ఫ్‌లపై దర్శనమిస్తున్నాయి. ఇవి వైద్యులకు ఉచితంగా ఇవ్వాల్సినవి. కానీ కొన్ని చోట్ల అవే అమ్మకానికి పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది చట్టవిరుద్ధమే కాకుండా, నాణ్యత, నిల్వకాలం విషయంలోనూ ప్రమాదకరం. ఎందుకంటే ఈ శాంపిళ్లు సరైన స్టోరేజ్ లేకుండా చేతులు మారుతుంటాయి....

కాలం చెల్లిన మందుల విక్రయాలు....

మరోవైపు ఎక్స్‌పైరీ డేట్ దాటిన మందులు రోగుల చేతుల్లోకి వెళ్లుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. ప్యాకెట్‌పై తేదీ చెరిగిపోయేలా చేయడం, స్టిక్కర్లు అంటించడం, లేదా పాత స్టాక్‌ను కొత్తదానితో కలిపి అమ్మడం వంటి మోసాలు జరుగుతున్నాయని వినిపిస్తోంది. కొన్నిసార్లు రోగి ఇంటికి వెళ్లి గమనిస్తేనే మందు కాలం చెల్లిందని తెలుస్తోంది. అప్పటికే ఆ మందు శరీరంలోకి వెళ్లి ఉంటే జరిగే నష్టం ఎవరిది?...

నామమాత్ర తనిఖీలు...

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు పేరుకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెలకోసారి, లేదా ఫిర్యాదు వచ్చినప్పుడే కొన్ని షాపులకు వెళ్లడం, ముందస్తు సమాచారం ఇచ్చే తనిఖీలు జరగడం వల్ల అసలు అక్రమాలు బయటకు రావడంలేదని ఆరోపణ. నమూనాలు తీసుకున్నా, నివేదికలు రావడానికి నెలలు పట్టడం, చర్యలు ఆలస్యం కావడం వల్ల దందా యథావిధిగా కొనసాగుతోంది......

షాపుల్లో బినామీ దందా.....

చట్టప్రకారం ప్రతి మెడికల్ షాప్‌లో అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. కానీ వాస్తవంగా చాలా షాపుల్లో ఫార్మసిస్టు పేరు మాత్రమే బోర్డుపై ఉంటుంది. కౌంటర్ వద్ద మాత్రం అనుభవం లేని వ్యక్తులు, బినామీలు మందులు ఇస్తున్నారు. ఫార్మసిస్టు నెలకు ఒకసారి సంతకం పెట్టి వెళ్లిపోతున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి.

ఇది రోగుల భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతోంది......

అడ్డగోలుగా ఔషధ వ్యాపారం.....

లైసెన్సుల అద్దె, నిబంధనల ఉల్లంఘన, బిల్లింగ్ లేకుండా అమ్మకాలు!!ఇవన్నీ కలిసి ఔషధ వ్యాపారాన్ని అడ్డగోలుగా మార్చేశాయి. స్టాండర్డ్ కంపెనీల మందులు పక్కకు పోతుండగా, తక్కువ ధర పేరుతో నాసిరకం, అనుమానాస్పద మందులు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. లాభాల కోసం నిబంధనలను తుంగలో తొక్కే ధోరణి రోజురోజుకీ పెరుగుతోంది........

రోగుల ప్రాణాలపై ప్రభావం.....

ఈ అక్రమాల ప్రభావం నేరుగా రోగుల ఆరోగ్యంపై పడుతోంది. సరైన మోతాదు తెలియకుండా మందులు వాడటం వల్ల సైడ్ ఎఫెక్ట్స్, అలర్జీలు, కాలేయం–కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యాంటీబయోటిక్స్‌ను ఇష్టానుసారంగా వాడటం వల్ల డ్రగ్ రెసిస్టెన్స్ పెరిగే ప్రమాదం ఉంది. ఇది రేపటి తరానికి ముప్పుగా మారనుంది....

ప్రభుత్వ ఆదాయానికి గండి....

అక్రమ విక్రయాలు, బిల్లింగ్ లేకపోవడం వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల పన్ను నష్టం జరుగుతోంది. జీఎస్టీ ఎగవేతతో పాటు లైసెన్స్ ఫీజులు కూడా సక్రమంగా చెల్లించని పరిస్థితులు ఉన్నాయి. ఒకవైపు ప్రభుత్వ ఆసుపత్రులు మందుల కొరతతో సతమతమవుతుంటే, మరోవైపు ప్రైవేట్ మార్కెట్‌లో ఈ దందా రాజ్యమేలుతోంది.....

ఎవరి బాధ్యత?..

.డ్రగ్ కంట్రోల్ శాఖ, ఆరోగ్య శాఖ, వాణిజ్య పన్నుల శా!!ఖలన్ని ఉన్నా సమన్వయ లోపం కనిపిస్తోంది. తనిఖీలు కఠినంగా, నిరంతరంగా జరిగితేనే పరిస్థితి మారుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టే ఎఫ్‌డీఐ విధానాలు ఉపసంహరించుకోవాలి

మధ్యాహ్న భోజన విరామంలో ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన

**చౌటుప్పల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) పరిమితిని 100 శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అఖిల భారత జీవిత బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఐఈఏ) అధ్యక్షుడు ఏ. రమేష్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్‌లోని ఎల్ఐసీ శాఖ కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఐసీఈయూ బీమా రంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన బ్రాంచ్ ప్రధానకార్యదర్శి జి.భాస్కర్ రాజుతో కలిసి పాల్గొని మాట్లాడారు. వంద శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం వల్ల బీమా రంగం కార్పొరేట్ లాభాలకు పరిమితమై, సామాన్య ప్రజల భద్రత దెబ్బతింటుందని ఇందుకు గత అనుభవాలే నిదర్శనమని పేర్కొన్నారు. 2000 సంవత్సరంలో దేశంలో బీమా వ్యాప్తి 3 శాతంగా ఉండగా, ఎఫ్‌డీఐని విడతలవారీగా 74 శాతానికి పెంచినప్పటికీ ప్రస్తుతం అది కేవలం 3.5 శాతం వద్దే నిలిచిందని తెలిపారు. పెట్టుబడులు పెరిగితే బీమా వ్యాప్తి పెరుగుతుందన్న ప్రభుత్వ వాదన పూర్తిగా అబద్ధమని స్పష్టమైందన్నారు. 100 శాతం ఎఫ్‌డీఐ అమలులోకి వస్తే భారతీయులు కష్టపడి దాచుకున్న పొదుపు నిధులపై విదేశీ కంపెనీలకు





సంపూర్ణ నియంత్రణ లభిస్తుందని, ఇది దేశ ఆర్థిక సార్వభౌమాధికారానికి తీవ్రమైన ముప్పుగా మారుతుందన్నారు. విదేశీ బీమా సంస్థలు కార్పొరేట్ లాభాలకే ప్రాధాన్యం ఇస్తాయే తప్ప, పేద మరియు మధ్యతరగతి ప్రజల భద్రతపై బాధ్యత వహించవని విమర్శించారు. ఈ దేశ వ్యతిరేక విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ బీమా సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టే విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సోమశేఖర్, రాము, రాకేష్, అరుణ, లత, శ్రీదేవి, గణేష్, ధనుష్, రామకృష్ణ, సత్యనారాయణ, మధు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శబరిమలకు (పెద్దపాదం) అటవీ మార్గాన్ని ఉపయోగించే భక్తులకు ప్రత్యేక పాసు సౌకర్యం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18

ఎరుమేలి మీదుగా సాంప్రదాయ (పెద్దపాదం) అటవీ మార్గం గుండా నడిచి శబరిమల పుణ్యక్షేత్రానికి చేరుకునే భక్తులకు నేటి నుండి ప్రత్యేక పాస్ అందించబడుతుంది. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి,శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ నల్లగొండ జిల్లా వారు గతంలో కేరళ ముఖ్యమంత్రి పిన్నరై కి ఈ అంశంపై వినతి పత్రం సమర్పించగా సాను కూలంగా ముఖ్యమంత్రి స్పందించి గత సంవత్సరం సూత్ర పాయకంగా అనుమతించారు. ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో అమలు జరుపనున్నట్లు తెలిపారు. వారి కృషి ఫలితంగానే అయ్యప్ప భక్తులకు ఈ అవకాశాన్ని కల్పించినట్లు సెంట్రల్ అధ్యక్షులు రాజీవ్ దేశ్ పాండే, ఆర్గనైజింగ్ సెక్రటరీ బజ్జూరి యాదయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెందోట సోము ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముకుళి వద్ద పాస్ పంపిణీ జరుగుతుందని, అటవీ శాఖ ద్వారా జారీ చేయబడుతుందని వారు తెలిపారు.ఈ నిర్ణయం యాత్రికుల నుండి చాలా కాలంగా ఉన్న డిమాండ్ను తీరుస్తుంది. సన్నిధానం



చేరుకోవడానికి 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నడిచిన భక్తులు గతంలో వచ్చిన తర్వాత చాలా గంటలు క్యూలలో నిలబడాల్సి వచ్చేది. ప్రత్యేక పాస్ ప్రవేశపెట్టడం వల్ల ఈ ఇబ్బంది తొలగిపోయి యాత్రికులకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని తెలిపారు.కొత్త ఏర్పాటు ప్రకారం , సాంప్రదాయ అటవీ మార్గం ద్వారా వచ్చే భక్తులను మరకూట్టం నుండి చంద్రనందన్ రోడ్డు మరియు నడపందల్ ద్వారా ప్రత్యేక క్యూలో పంపిస్తారు. తద్వారా వారు నేరుగా 18 పవిత్ర మెట్లను ఎక్కడానికి అనుమతిస్తారు. ఈ వ్యవస్థ తేదీ 19. 12 2025 శుక్రవారం నుండి సన్నిధానంలో అమల్లోకి వస్తుంది.శబరిమల పవిత్ర యాత్ర చేపట్టే వేలాది మంది యాత్రికులకు ప్రయాణాన్ని సులభతరం చేసినందుకు దోహదపడుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది భక్తులకు దర్శనం సౌకర్యం కల్పించడం పట్ల అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, అది హరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ, కేరళ ప్రభుత్వానికి,ట్రావెన్ కోర్ బోర్డ్ యజమాన్యంకి కృతజ్ఞతలు తెలిపింది.

# నేడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి అన్న ప్రసాద కార్యక్రమం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18


స్వామివారి అన్న ప్రసాదం ఫౌండర్ గడగోజు సత్యనారాయణ చారి


దేవస్థానం అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంత చార్యులు

నార్కట్ పల్లి మండల కేంద్రంలో కలియుగ ప్రత్యక్ష దైవం, కోరిన కోరికలు నెరవేర్చే వరప్రదాత,కులమత బేధం లేకుండా సమిష్టిగా కృషి గావించిన మహా జ్ఞాని, కాలజ్ఞాన కర్త జగద్గురు శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం ప్రాంగణంలో.. గడగోజు యాదమ్మ ఆశీస్సులతో వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో నిర్మించి ప్రారంభించిన స్వామివారి మహా అన్నప్రసాదం కార్యాలయంలో ప్రతి నెల పౌర్ణమి అమావాస్య రోజులను పురస్కరించుకొని నెలకు రెండు రోజులు ఉభయ దాతల సహకారంతో స్వామివారి అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఈనెల 19 శుక్రవారం అమావాస్య రోజును పురస్కరించుకొని దేవస్థానం అర్చకులు ఉత్తరపెల్లి అనంత చార్యులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారి మహా నైవేద్యం భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణగా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.మరిన్ని వివరాలకు 9959864811 నంబర్ పై శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి అన్న ప్రసాదం కార్యక్రమం వ్యవస్థాపకులు గడగోజు సత్యనారాయణ చారి తెలిపారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18

అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన తను మా స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేశారు పూర్వ విద్యార్థులు. వివరాలలోకి వెళ్ళగా 200405 పదవ తరగతి సంబందించిన నార్కెట్పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల హై స్కూల్ సంబందించిన మానుపాటి రమేష్ ఆరోగ్యం బాగాలేక ఇటీవల కాలం చేశారు. విషయం తెలుసుకున్న అతని తోటి విద్యార్థులు అందరూ కలిసి 82,500 డబ్బులు ఆర్థిక సహాయం చేశారు. కుటుంబంకి ఆర్థిక సహాయం చేయడానికి చక్కటి సహాయం సహకారం చేసిన ఫ్రెండ్స్ అందరికి పేరు పేరునా అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు రమేష్ కుటుంబ సభ్యులు. ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు రావడం చాలా సంతోషం ఆనందంగా ఉందని సంతోష వ్యక్తం చేశారు. మొత్తం డబ్బులు 82500వేల రూపాయలు, 50 కేజీల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మానుపటి రమేష్ కుటుంబం కి డబ్బులు అందించిన వారిలో నడిగోటి శ్రీనివాస్, గోపగోని పాపయ్య, దాసరి గోవర్ధన్, దేపా శిల్పా, సోమనబోయిన శ్రీశైలం, కోమటిరెడ్డి జలంధర్ రెడ్డి,ఎడ్ల అరవింద్ రెడ్డి, చిరుమర్తి శంకర్, యాంపల్ల శేఖర్, వంగాల సుమలత, నిమ్మల సుజాత, 50 కేజీ ల ధాత మైల గోపాల్,కల్లూరి శంకర్, కోమటిరెడ్డి గీతా, చిరుమర్తి లింగస్వామి, మైల నరసింహ, గుత్తా సుమతి,చెరుకుపల్లి రాణి, మున్వర్ పాషా, రమేష్ కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వారి దాతృత్వం పట్ల గ్రామస్తులు హర్షవ్యక్తం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని అభినందించారు.



## నేరాలు-దారుణాలు

# కరపత్రం ఆవిష్కరణ చేసిన ఎంజియూ విసి



**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** డిసెంబర్ 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించనున్న ప్రపంచ ధ్యాన దినోత్సవం కరపత్రాన్ని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తన కార్యాలయంలో కన్హా హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం ద్వారా ప్రశాంతత మానసిక సంతుల్యత సాధనతో ఉత్సాహంగా విశ్వ మానవులుగా జీవించవచ్చన్నారు. ఈ సంవత్సరం ధ్యాన దినోత్సవ ప్రధాన లక్ష్యం శాంతి, కరుణ మరియు ఐక్యత కోసం ప్రపంచవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగా రెడ్డి, వెంకటాచారి, నారాయణరెడ్డి మధుసూదన్ పాల్గొన్నారు.

# యాదమ్మ మృతి పట్ల సంతాపం ఆర్థిక సహాయం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18



నార్కెట్పల్లి మండలంలోని చెర్వుగట్టు గ్రామనికి చెందిన మందుల యాదమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో దిన్నె లింగయ్య, దయ్యాలా బిక్షం, మల్లయ్య, కనకలా సతీష్, బద్దుల శంకర్, కడగంచి శంకర్, చీర రమేష్, కొమ్ము శంకర్, చీర మధు, మిరియాల రమేష్,బండమీది ఆంజనేయులు, కొమ్ము అశోక్, దయ్యాలా శంకర్, దయ్యాలా స్వామి తదితరులు ఉన్నారు.

# ఫుట్బాల్ విజేతగా ఎంఎంఆర్ కళాశాల

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళ ఫుట్బాల్ పోటీలలో విజేతగా ఎంఎంఆర్ కళాశాల విద్యార్థినిలు ప్రధమ బహుమతి అందుకున్నారు. ద్వితీయ బహుమతి తెలంగాణ రెసిడెన్షియల్ ఆర్మీ డిగ్రీ కళాశాల భువనగిరి విద్యార్థినిలు గెలుపొందారు. విజేతలకు ఎంజియూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, హాస్టల్స్ డైరెక్టర్ డా. దోమల రమేష్, బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా హరీష్ కుమార్, అధ్యాపకులు డా శ్రీనివాసరెడ్డి , డా మురళి, పిడీలు డా సంజయ్, విజయరాణి, ప్రసాద్, మోనిక , తదితరులు పాల్గొన్నారు.



## కత్రం ఆరోగ్య సేవలు ప్రశంసనీయం
## డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మాధవ కుమార్



**అనంతగిరి డిసెంబర్ 18 ప్రభాత వార్త:** కత్రం చారిట బుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కత్రం ఆరోగ్య సేవ పేరు చేస్తున్న సేవలను జిల్లా డిప్యూటీ డిఎంఎస్లు డాక్టర్ మాధవ్ కుమార్ ప్రశంసించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని



నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు ఆరోగ్య సేవ ద్వారా మారుమూల ప్రాంతాల్లోకి వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న కత్రం ఆరోగ్య సేవ సిబ్బందిని అభినందించారు. ఇలాంటి సేవలు మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం తరఫున అండగా ఉంటామన్నారు వైద్య సేవలు ప్రతి మూల ప్రాంతాలకు చేరే విధంగా అందరూ సమిష్టి కృషి చేయాలని సూచించారు కత్రం ఆరోగ్య సేవలో భాగంగా నిర్వహిస్తున్న మొబైల్ ఆసుపత్రిని సందర్శించి అందులోని సదుపాయాలు ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్థోపెడిక్ వైద్యనిపులు రోగాలను పరీక్షించి తగిన వైద్య సూచనలు అందించారు సుమారు 146 మంది రోగులకు ఉచిత ఆర్థోపెడిక్ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు బుడిగ రామాంజనేయులు, కత్రం కిరణ్ రెడ్డి, కత్రం ఆరోగ్య సేవ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌతమ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయంలో నేడు విశేష పూజలు

**చందూరు రూరల్,18డిసెంబర్,ప్రభాతవార్త:**



చందూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో మార్గశిరమాస బహుళ అమావాస్య శుక్రవారం ఆలయంలో గణపతి పుణ్య వాచనము,రుద్ర అభిషేకము,రుద్రహోమం, మృత్యుంజయ హోమం,నవగ్రహాల హోమం కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణఅధికారి అంబటి నాగిరెడ్డి,ధర్మకర్తలు బోయపల్లి రాములు, కురుపాటి వెంకటమ్మ,జిల్లా నరసింహ,కారువంగ నరసింహాశర్మ,ఆలయ పూజారులు పాల్గొన్నారు

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**అనంతగిరి డిసెంబర్ 18 ప్రభాత వార్త:** లింగా కోటమ్మ రాఘవరెడ్డి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన లింగా రాఘవరెడ్డి ఫౌండేషన్ గ్రామీణ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని ఫౌండేషన్ చైర్మన్ లింగా రాఘవరెడ్డి అలియాస్ రాజేశ్వరరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని మొగలాయి కోట గ్రామానికి చెందిన నెమ్మది జక్కయ్య రమణ దంపతుల కుమార్తె వివాహ ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ తరవున రూ.10వేల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కొరవడిన చోట్ల లింగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి సదుపాయం కల్పించామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఫౌండేషన్ ద్వారా గ్రామంలో ప్రతి నూతన వధూవరులకు వస్త్రాలు అందిస్తున్నామని,అదేవిధంగా ప్రమాదశాత్తు మరణిస్తే 5వేలు చెల్లిస్తున్నామన్నారు.ఇదే కాకుండా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## సవాల్ గా మారనున్న సమస్యలు

**నడిగూడెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** గ్రామాల్లో గత రెండు సంవత్సరాలుగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగింది. నిధుల కొరతతో ప్రత్యేక అధికారులు పూర్తిస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో అంతగా చొరవ చూపలేకపోయారు. ఎన్నో సమస్యలు గ్రామాల్లో తిష్ట వేశాయి. ప్రత్యేక అధికారుల పరిధిలో ఉన్న కొన్ని సమస్యలు పరిష్కరించినప్పటికీ మరికొన్ని సమస్యలు నేటికీ పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు పాలకవర్గాలకు సమస్యల పరిష్కారం సవాల్గా మారనుంది. ఈనెల 22న ప్రమాణస్వీకారం చేసిన తర్వాత సమస్యల పరిష్కారం పై నిరంతరము దృష్టి సారిస్తేనే గ్రామాల్లో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం కానున్నాయి. సర్పంచులు లేక గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులన్నీ నిలిచిపోయాయి. ఇక కొత్త పాలకవర్గాలు ఏర్పడ్డ తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు మంజూరు కాగానే గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పలు పథకాల కింద అభివృద్ధి నిధులు మంజూరు చేస్తుంది. సదరునిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పనులకు మోక్షం కలిగేలా కొత్త పాలకవర్గాలు చూడాల్సిన బాధ్యత ఉంది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు కూడా ప్రజల నుండి ఆదరణ పొందాలంటే అభివృద్ధి పనులపై దృష్టి సారించక తప్పదు.

## నూతన సర్పంచ్ తులసిరాంను అభినందించిన మాజీ ఎమ్మెల్యే



**కొండమల్లేపల్లి,18డిసెంబర్,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కొండమల్లేపల్లి మండలం చెన్నారం గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ బలపరిచిన రమావత్ తులసిరాం సర్పంచ్గా గెలుపొందడంతో గురువారం బిఆర్ఎస్పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తులసిరాంను అభినందించి,శాలువాతో సత్కరించారు.తులసిరామ్ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

**నేరేడుచర్ల డిసెంబర్ 18 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం మూడవరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామనరసింహ తేజ, వేద పండితులు నరసింహుల ఆధ్వర్యంలో విశ్వేకశ పూజ, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి తిరుప్పావై మూడవ పాదాన్ని పఠించారు, పూజా కార్యక్రమాల్లో ఆకొణతం సత్యనారాయణ రెడ్డి,రాచకొండ మధుసూదన్, రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమ, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, పొనుగోటి జంగారావు, తాటికొండ వెంకటరెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, చిత్తనూరు సత్యనారాయణ, కిషోర్, శీను, చలసాని నాగేశ్వరరావు, పోలిశెట్టి లింగయ్య తదితరులు పాల్గొన్నారు




## కిట్స్ కళాశాల లో సెమీ క్రిస్మస్ వేడుకలు.



**.... కోదాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సువార్త చర్చి పాస్టర్ రవి కుమార్ పాల్గొని విద్యార్థి నులకు దైవ సందేశం ఇచ్చారు. ప్రేమకు ప్రతి రూపం యేసు ప్రభువని, అందరు యేసు ప్రభువు సందేశాన్ని పాటించాలని, శాంతి మార్గాన్ని ఆచరించాలన్నారు. ఇతరులపై ప్రేమ, జాలి, కరుణ, చూపించాలని, సోదర భావంతో కలిసి మెలిసి జీవించాల న్నారు. అనంతరం విద్యార్థినులతో కలసి కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు ఆలపించిన భక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, అధ్యాపకులు , నరసింహా రావు, నాగరాజు,లక్ష్మణ్, అరుణ, ఝాన్సీ, సంధ్య, కళ్యాణి, కిరణ్ కుమార్, వెంకట రత్నం, ప్రత్యూష, విద్యార్థి నులు పాల్గొన్నారు.

## జాతీయ పెన్షనర్ల దినోత్సవం



**నడిగూడెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** జాతీయ పెన్షనర్ల దినోత్సవం ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం నడిగూడెం మండలానికి చెందిన సీనియర్ పెన్షనర్లు అలుగు పల్లి అప్పారెడ్డి, వేపూరి రాములు జిల్లా శాఖ పక్షాన సన్మానించడం జరిగింది. జిల్లా శాఖ అధ్యక్షులు బొల్లు రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య , జిల్లా ట్రెజరీ అధికారి రవికుమార్ పాల్గొని సీనియర్ పెన్షనర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ డి శ్యాంసుందర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి యస్ ఎ హమీద్ ఖాన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కే రవీందర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే రవీందర్ రెడ్డి, టీ లక్ష్మి కాంత్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి జి అనంత రాములు, నడిగూడెం మండల యూనిట్ అధ్యక్షులు ఎం డి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి శ్రీయల్ బాలాజీ, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, కోదాడ యూనిట్ అధ్యక్షులు పందిరి వేనే పల్లి శ్రీనివాసరావు, పందిరి రఘువర ప్రసాద్, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ పెన్షనర్లు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ధనుర్మాస వేడుకలు

**నడిగూడెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** మండలంలోని సిరిపురం, నడిగూడెం, వేణుగోపాలపురం, రత్నవరం తదితర గ్రామాలలో ధనుర్మాస వేడుకలు శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి కి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మహిళలు గాజులు, వస్త్రాలు అమ్మవారికి సమర్పించారు. తిరుప్పావై కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, వేదాంతం చక్రధరాచార్యులు పూజా కార్యక్రమాలను ఎంతో నిష్టతో నిర్వహించారు. వేకువజామున మహిళలు ఆలయాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. జనవరి 16 వరకు ధనుర్మాస వేడుకలు కొనసాగుతాయి. పెద్ద ఎత్తున భక్తులు వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న బిజెపి అరెస్టులు కేసులుతో నిరంకుశ పాలన మానుకోవాలి

ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

భువనగిరి రూరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త





:బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలోలోని ప్రిన్స్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం బీజేపీ కార్యాలయం ముట్టడి కోసం ర్యాలీగా వెళ్తున్న సందర్భంగా పోలీసులు అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. బీజేపీ చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తూ, పార్లమెంట్ సాక్షి గా ప్రజలకు తెలియజేస్తున్న రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీపై తప్పుడు కేసులు పెడుతూ కుట్రలు చేస్తున్నారని ఈ విషయంపై రాజ్యాంగబద్ధంగా ప్రశ్నించే వారిని అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రతిపక్ష నాయకులపై చేస్తున్న అరాచకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

## ధాన్యంకేంద్రాలకు నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

పెద్దవూర డిసెంబర్ 18 ప్రభాతవార్త



కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మార్కెట యార్డు లో ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 17 శాతం తేమతో తాలు తరుగు లేకుండా, నాణ్యత ప్రమాణలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయొద్దని ధాన్యాన్ని తూర్పారబట్టాలన్నారు. మంచు ఉన్నది కాబట్టి ధ్నాన్య మీద పట్టాలు కప్పాలన్నారు. మ్యాచర్ చూసి రైతులకు మేలు జరిగే విధంగా ధాన్యం వెంటనే కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డిని ఏర్పాట్లు ఏ లా చేశారని అడిగి తెలుసుకున్నారు. ఎంత ధాన్యం కొన్నారు, ఇప్పటివరకు 107 ధాన్యం లారీలు కొనుగోలు చేశామని చెప్పారు 23,400 క్వింటాల్ సన్నవి కొన్నామని చెప్పారు. మంచు ఉన్నాయి కాబట్టి వాటి మ్యాచర్ వచ్చేవరకు ఆరబోసినం మ్యాచర్ వచ్చినంక వాటిని రెండు రోజుల్లోనే పూర్తి చేస్తామన్నారు ఐకెపి సెంటర్లో రైతులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగినారు. రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో మాకు ఏమీ ఇబ్బంది లేవని చెప్పారు. ఈమె వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్. పౌరసరఫరాల అధికారి వెంకటేశ్. పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో ఉమా దేవి ఏ.ఓ. సందీప్ రెడ్డితదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు వివరాల రికార్డులను పక్కగా నిర్వహించాలి

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 18:



ధాన్యం కొనుగోలు వివరాల రికార్డులను పక్కగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. గురువారంఅనుముల మండలం, కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను, రిజిస్టర్లను తనిఖీ చేసి పరిశీలించారు. ధాన్యం అమ్మిన రైతులకు ఇచ్చిన రశీదులు, వచ్చిన దాన్యం, క్రమ సంఖ్య ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు పంపించిన వివరాలు, తేమశాతం, తూకం, తదితర వివరాలన్నింటిని రికార్డుల ద్వారా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలతో పాటు, ప్రతిరోజు తేమ కొలిచిన వివరాలను, కొనుగోలు చేసి మిల్లులకు పంపించిన వివరాలను పక్కగా నిర్వహించాలని , రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిరక్ష ్యం చేయవద్దని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో జాప్యం చేయకుండా ఎప్పటి కప్పుడు దాన్యాన్ని అప్పుడే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, తేమ, తాలు, తరుగు వంటి వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో వచ్చిన వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపుల విషయంలో జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, అలాగే డబ్బులు చెల్లించిన రైతుల వివరాలు సైతం నమోదు చేయాలని సూచించారు. వారి వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఐదు గ్రామాలకు ఉపసర్పంచ్ ల ఎన్నిక

మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండల పరిధిలోని ఐదు గ్రామాల ఉపసర్పంచ్ లకు గురువారం రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఎన్నిక జరిపారు. ఎంపికైన అభ్యర్థులకు సహాయ ఎన్నికల అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వో మాతంగి రమేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య యాదవ్, రిటర్నింగ్ అధికారులు బొలిశెట్టి బిక్షపతి, జి గోపయ్య, ధర్మనాయక్, వీరయ్య, రాజు, కృష్ణ కాంత్,చంద్రయ్య, ఉస్మాన్,కురువా నాయక్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు లింగంపల్లి వెంకన్న, ప్రసాద్, కోడి రెక్క శైలజ, రమణ పాల్గొన్నారు. ఎన్నికైన ఉపసర్పంచ్ ల వివరాలు: వెంకటాద్రి పాలెం దాసరాజు అంజయ్య, అవంతిపురం ఉప్పుతల మహేష్, ములకల కాలువ షేక్ జానీ పాషా, రాయిని పాలెం చిలుకల సతీష్, సీత్య తండా ధనావత్ మంగ్యాలు ఉన్నారు






## భార్య ఓటమిని మనసులో పెట్టుకొని దాడి చేయించిన తహసిల్దార్.

.దాడిలో గాయాలపాలైన విజయ్ కుమార్ ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలింపు


..నూతనకల్.. డిసెంబర్ 18 ప్రభాతవార్త..



ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన తన సతీమణి ఓటమిపాలవడంతో ఓటమిని జీర్ణించుకోలేక తన ప్రత్యం ్థలలో ఒకరైన గుగుల ోత్ విజయ్ కుమార్ ను కర్రలు, రాళ్లతో దాడి చేసి చంపడానికి యత్నించిన సంఘటన మండల పరిధిలోని సోమ్లా తండా గ్రామపంచాయతీ జాల్ తండాలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక ులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుగులోత్ దేశ్యా నాయక్ తన భార్య గుగులోత్ రజితను ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయించి ఓటమిపాలయ్యారు.ఓటమిని జీర్ణించుకోలేక తన ప్రత్యర్థులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ గ్రామంలో ఓట్లు వేయలేదని తన తమ్ముడితో ఓటర్ల ఇంటింటికి తిరుగుతూ డబ్బులు వసూలు చేయించడంతోపాటు తన ప్రత్యర్థుల వైపు గల నాయకులను బెదిరించడానికి యత్నిస్తూ అదేపనిగా తన తమ్ముడు గుగులోత్ దేవాను మరికొందరు అనుచరులతో కలిసి తన బావి వద్ద పొలం పనులు చేసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్త గుగులోత్ విజయ్ కుమార్ ను హత్య చేసేందుకు వెళ్లారు. విషయం గమనించిన విజయ్ కుమార్ అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించగా కర్రలతో తలపై గట్టిగా మోదడంతో అక్కడే పడిపోయాడు.రాళ్లతో బాదుతుండగా విజయ్ గట్టిగా అరవడంతో పక్కన గల వ్యవసాయ పనులు చేస్తున్న రైతులు చూడడంతో అక్కడి నుండి పారిపోయినట్లు వారు తెలిపారు.గాయాల పాలై పడి ఉన్న విజయ్ కుమార్ ను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.బాధితుడు విజయ్ కుమార్ భార్య గుగులోతు విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.తన కార్యకర్తలయిన మరికొందరు వ్యక్తులను బెదిరించడంతోపాటు విజయ్ కుమార్ ని హత్య చేయడానికి ప్రయత్నించిన గుగులోత్ దేవాను, అతనిని ప్రోత్సహించిన తన అన్న దేశ్యా నాయక్ లపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని సోమ్లా తండా సర్పంచ్ దీప శంకర్ నాయక్ పోలీసులను కోరారు.

## నూతన సర్పంచ్ అండెం రేణుక యాదయ్యలకు సన్మానం

మాడుగులపల్లి, డిసెంబర్ 19ప్రభాత వార్త



స్థానిక సర్పంచ్ ఎన్నికలలో మండలంలోని ఆగా మోత్కూర్ నుంచి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి అండెం రేణుక యాదయ్య సమీప ప్రత్యర్థి పై 83 ఓట్లతో ఘన విజయం సాధించిన సందర్భంగా, గెలుపొందిన అభ్యర్డులు, ఉప సర్పంచ్ బోడ రమేష్, వార్డు సభ్యులు దాసరి క్రిష్ణ వేణి, కంకణాల కళ్యాణి, బంటు నాగరాజు, ఎం డి జాఫర్, లను శాలువతో సన్మానించిన స్థానిక శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి. కార్యక్రమం లో వారి వెంట కాంగ్రెస్, సీపీఎం నాయకులు భూపతి ఉషయ్య, అవిరెండ్ల రాములు, పఠాని శ్రీను, మైభా, రాములు, విజేందర్, బాలకృష్ణ మొదలగువారున్నారు.

# మూతపడుతున్న శివన్నగూడ పశువుల దవాఖానా

## ఇష్టారాజ్యంగా డాక్టర్ విధులు - అధికారుల చర్యలు శూన్యం

మర్రిగూడ డిసెంబర్ 18 ప్రభాతవార్త

బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగిగా రైతులకు, ప్రజలకు సేవలందిస్తూ జవాబుదారీగా ఉండాల్సిన పశువైద్యులు వాస్తవంలో మాత్రం ఇష్టారాజ్యంగా విధులు నిర్వర్తిస్తున్న ఘటన మర్రిగూడ మండలంలోని శివన్నగూడ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని శివన్నగూడ ప్రభుత్వ పశువుల దవాఖాన ప్రభుత్వ సమయపాలనకు పూర్తిగా విరుద్ధంగా పనిచేస్తోంది. బుధవారం రోజున దవాఖాన పూర్తిగా మూతపడగా, గురువారం కూడా మధ్యాహ్న సమయం కాకముందే తాళం వేసిన పరిస్థితి నెలకొంది. దీంతో అత్యవసర చికిత్స కోసం వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి



సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సిన పశువైద్యులు, సిబ్బంది తమకు నచ్చిన సమయంలో హాస్పిటల్ తెరిచి, నచ్చిన సమయంలో మూసివేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియక రైతులు అయోమయంలో పడుతున్నారు. రెండు రోజులుగా అత్యవసర సేవలు కూడా అందకపోవడంతో నోరు లేని మూగజీవులు తీవ్రంగా నష్టపోతున్నాయి. మండలంలో రెండు పశువైద్యశాలలు ఉన్నప్పటికీ, మర్రిగూడ క్లస్టర్ మాత్రమే సేవలందిస్తుందన్న పేరు ఉండగా, శివన్నగూడ దవాఖాన మాత్రం పేరుకే పరిమితమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. డాక్టర్ వచ్చిందే వచ్చి మధ్యాహ్నం తర్వాత లేకున్నా కూడా "ఆన్ డ్యూటీ" అనే సిద్ధాంతాన్ని అమలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండలు, గుట్టలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎప్పుడూ ఏ మూగజీవికి ఏమవుతుందో తెలియని పరిస్థితి ఉండగా, ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్‌పై చర్యలు తీసుకోవడంలో జిల్లా వెటర్నరీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పశుసంవర్ధక శాఖ స్పందించి, విధుల పట్ల బాధ్యత కలిగిన డాక్టర్లను శివన్నగూడ దవాఖానలో పర్మినెంట్‌గా నియమించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# పెండింగ్ బకాయిలు చెల్లించే వరకు లెప్రసీ సర్వే చేయం

## మర్రిగూడ పిహెచ్సీలో ఆశా వర్కర్స్

మర్రిగూడ, డిసెంబర్ 18 ప్రభాతవా

మర్రిగూడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం డాక్టర్ విప్లవ మేడమ్‌కు వినతి పత్రం అందజేశారు. డిసెంబర్ 18 నుండి లెప్రసీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, గతంలో చేసిన లెప్రసీ సర్వేలకు సంబంధించిన పెండింగ్ బకాయిలు చెల్లించే వరకు సర్వే నిర్వహించలేమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా లెప్రసీ సర్వే నిర్వహించినప్పటికీ ఇప్పటివరకు తగిన పారితోషకం చెల్లించకపోవడం



అన్యాయమన్నారు. అలాగే గతంలో నిర్వహించిన ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన డబ్బులు కూడా ఇప్పటికీ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించలేదని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన పరిస్థితుల్లో, చాలీచాలని పారితోష్కాలతో ఆశా వర్కర్లు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000 వేతనం నిర్ణయించి వారికి ఆర్థిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన అదనపు పారితోషకాలను కూడా ఎగ్గొట్టాలని చూడడం తగదని, స్థానిక సంస్థల ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ కార్యదర్శి జంపాల వసంత, కోయ మంజుల, పగడాల బాలమణి, పందుల పద్మ, రామావత్ లక్ష్మి, మెండు విజయ, బోయపల్లి విజయ, జిల్లా విజయ, వీరమల్ల ముత్యాలు తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# దాబక్షిపల్లి గ్రామంలో దొంగల హల్‌చల్

## స్థానికుల చేతికి చిక్కిన దొంగ - పోలీసులకు అప్పగింత..

మర్రిగూడ, డిసెంబర్ 18 : ప్రభాతవా

నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం ఖుదాబక్షిపల్లి గ్రామంలో దొంగల హల్‌చల్ కలకలం రేపింది. గ్రామానికి చెందిన మేస్త్రి గండు సత్తయ్య ఇంట్లో పగటిపూట దొంగతనానికి యత్నించిన దొంగను స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. సత్తయ్య ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో దొంగ తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించాడు. మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చిన సత్తయ్య భార్య మంగమ్మ ఇంటి తాళం పగిలి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్లగా దొంగ కనిపించాడు. వెంటనే ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల గ్రామస్తులు అక్కడికి చేరుకొని ఒక దొంగను పట్టుకున్నారు. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పందుల జయలక్ష్మి-పాండు గౌడ్ మర్రిగూడ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు దొంగను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనలో సత్తయ్య ఇంటి నుంచి సుమారు రూ.50 వేల నగదు చోరీ జరిగినట్లు బాధితులు తెలిపారు. గతంలో కూడా ఇదే దొంగ సత్తయ్య ఇంట్లో రూ.90 వేల చోరీ చేసినట్లు అనుమానం. పట్టుబడ్డ దొంగ మంచాల మండలం లోయపల్లి గ్రామ పంచాయతీ, సల్లీగుట్ట తండాకు చెందిన మెగావత్ శ్రీకాంత్ గా గుర్తించారు. అతనితో పాటు ఇంకా ముగ్గురు



వ్యక్తులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. వారి వివరాలపై పోలీసులు విచారణ చేపట్టారు. గత వారం రోజులుగా లోయపల్లి గ్రామంలో కూడా పలు చోరీలు జరిగాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వడ్ల వ్యాపారి ఈరమల్లి యాదయ్య ఇంట్లో నుంచి రూ.25 వేలకుపైగా నగదు దొంగిలించినట్లు లోయపల్లి గ్రామస్తులు వెల్లడించారు. ఈ వరుస చోరీల నేపథ్యంలో గ్రామ ప్రజలు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పోలీసుల గస్తీ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## కొంపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్‌లను కలిసిన సైదులు

మర్రిగూడ/మునుగోడు డిసెంబర్ 18 ప్రభాతవా

కొంపల్లి గ్రామంలో నూతనంగా సర్పంచ్‌గా గెలుపొందిన జీడిమడ్ల నిర్మల దశరథని, ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డిని జీడిమడ్ల సైదులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కోసం పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా పనిచేస్తామని వారు అభిప్రాయపడ్డారు. గ్రామ సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా సమిష్టి కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.






## ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం కుట్రలు


మ ర్రిగూడ: డిసెంబర్ 18 ప్రభాతవార్త



పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు భరోసాగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని తెలుగుదేశం పార్టీ మర్రిగూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య తీవ్రంగా విమర్శించారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజావ్యతిరేకమైనవని ఆయన ఖండించారు. గాంధీ పేరు ఈ పథకానికి గౌరవం, గుర్తింపు అని, దాన్ని తొలగించాలనే ప్రయత్నాలు సహించబోమని స్పష్టం చేశారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గాంధీ పేరు తొలగించే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ పేరు తొలగించాలనే కుట్రలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు చేపడతామని పోలే మల్లయ్య హెచ్చరించారు.

## తహసిల్దార్‌ను సన్మానించిన రాంరెడ్డిపల్లి సర్పంచ్

మర్రిగూడ డిసెంబర్ 18 ప్రభాతవా



మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామ నూతన సర్పంచ్ లపంగి నరసింహ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అనంతరం, మర్రిగూడ మండల తాసిల్దార్ జై శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జై శ్రీనివాస్ మాట్లాడుతూ, రాంరెడ్డిపల్లి గ్రామ నూతన సర్పంచ్ నరసింహకు శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో జెడ్పీటీసీగా పోటీ చేసి, అలాగే ఎంపీటీసీగా గెలిచి గ్రామాభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందించిన నాయకుడిగా నరసింహకు మంచి గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దామేర భీమనపల్లి నూతన సర్పంచ్ జెల్ల కృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీను, బుడిద రాములు, తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీకటిమామిడి సర్పంచ్‌కు విజేందర్ శుభాకాంక్షలు



మర్రిగూడ/మునుగోడు డిసెంబర్ 18 ప్రభాతవా

చీకటిమామిడి గ్రామ నూతన సర్పంచ్‌గా గెలుపొందిన జీడిమడ్ల సైదులుని , మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగుదామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.




# సెల్ ఫోన్‌లోనే యూరియా బుకింగ్

## : అధికారులకు ఎరువుల డీలర్లకు అవగాహన

**చిట్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త** తెలంగాణ ప్రభుత్వం రైతుకు యూరియా కొరత మరియు క్యూలైన్లను తప్పించడం కోసం సరికొత్త యాప్ ను ప్రవేశపెట్టింది. ఇట్టి యాప్ పై మండల వ్యవసాయ అధికారులు ఎరువులు డీలర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈనెల 20 నుంచి రైతులు యూరియా కొనుగోలు చేయడానికి దానికి సంబంధించిన యాప్ డౌన్లోడ్ చేసుకుని బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ఆప్ లో రైతు తన పట్టాదార్ పాస్ పుస్తకం నెంబర్ నమోదు చేయగానే లింక్ పైన ఫోన్ నెంబర్ కి ఓటిపి వస్తుంది నమోదు చేసిన వెంటనే రైతుకు చెందిన భూమి విస్తీర్ణం సాగుచేసిన పంటకు ఆధారంగా ఎన్ని యూరియా భాష లభ్యమవుతాయేమో తెలుస్తుంది. రైతులు ఈ యాప్ ద్వారా అధిక యూరియా డీలర్లు సహకార సంఘాలు నమోదు చేసుకొనీ యూరియా కొనుగోలు చేసుకోవచ్చు. ప్రతి బుకింగ్ కు ఒక బుకింగ్ వస్తుంది ఐడి మరియు ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత డీలర్ దగ్గర యూరియా కొనుగోలు చేయవచ్చు దీనివలన ఎలాంటి క్యూ లైన్ కట్టడానికి అవసరం లేదు అని తెలిపారు. రైతులు ఈ యాప్ ద్వారా యూరో బుక్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సమీపంలోని రైతు వేయగల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారం సంప్రదించవచ్చునని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు. డీలర్ వద్ద కూడా వాలంటీర్లు ఉండి యూరియా బుక్ చేసుకోవడానికి సహకరిస్తారని ఒక ఉన్న రైతుకు ఒకే విడతలో యూరియా పొందవచ్చు అని రెండు నుంచి ఐదు ఎకరాలు ఉన్నవారికి 10 ఏళ్ల వ్యాధులు రెండు విడుదల వీడియో పొందవచ్చునని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శశాంక, మనీషా, వాసుదేవ్, వీణకుమారి లతో పాటు యూరియా షాపుల డీలర్లు, సింగిల్ విండో అధికారులు పాల్గొన్నారు.



# వలసల మాటున ఒడవని దుఃఖం

## డా.బెల్లి యాదయ్య. ప్రధానాచార్యులు

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 18** నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజు అర్థశాస్త్ర విభాగం నిర్వహించిన అంతర్జాతీయ వలసదారుల దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడిన డాక్టర్ బెల్లి యాదయ్య జీవనోపాధి కొరవడి నిరుపేదలు పట్టణాలకు నగరాలకు వలస వెళ్లి జీవన విధ్వంసానికి గురవుతున్నారని, మెరుగైన జీతభత్యాల కోసం పట్టభద్రులు విదేశాలకు వెళ్లి ఎన్నో అవమానాలను హింసను ఎదుర్కొంటున్నారని, వలసదారులది ఒడవని దుఃఖం అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. ఉపరితలంలో శ్రామికుల వలస, మేధోవలస ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహద పడినట్లు కనపడినా పేదలు విద్యావంతులు వలసదారులుగా ఆయా చోట్ల శ్రమదోపిడికి గురవుతున్నారని, ప్రభుత్వాలు వలసదారుల సమస్యల సత్వర పరిష్కారానికి విధాన రూపకల్పన చేయాలని ప్రధానాచార్యులు కోరారు. అతిథులుగా పాల్గొన్న వైస్ ప్రిన్సిపాల్ నాగు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.శ్రీనివాసాచారి వలస దారుల సమస్యలను విద్యార్థులతో చర్చించారు.



అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం పురస్క రించుకొని విద్యార్థులు రూపొందించిన ఉత్తమ స్టడీ ప్రాజెక్టర్ సమర్పణలు ఐదింటికి ప్రధానాచార్యులు కీర్తిశేషులు బెల్లి సాయిలు స్మారక నగదు పారితోషి కాన్ని అందజేశారు కార్యక్రమానికి అర్థ శాస్త్ర అధ్యాపకురాలు కె.హరిత అనసంధానకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, శంకర్, రవీందర్, శివశంకర్,ఉపేందర్,సుభాషిణి, కార్యా లయ సిబ్బంది వెంకన్న, సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మరింత మానవీకరించడమే అభివృద్ధి

## కేఎల్ రెడ్డి మెమోరియల్ లెక్చర్‌లో ఆచార్య బలరాములు చిన్నాల



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** ప్రముఖ జర్నలిస్టు, తెలంగాణ స్వాప్నికుడు కంచర్ల లక్ష్మారెడ్డి స్మారకార్థం రెండవ స్మారక ఉపన్యాసాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు, సెస్ విసిటింగ్ ప్రొఫెసర్, ఆచార్య బలరాములు చిన్నాల " భారతదేశ అభివృద్ధి పథం: వికసిత్ భారత్ 2047 సాధనకు విధానపరమైన వ్యూహాలు" అనే అంశం పై ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వతంత్రానంతరం అభివృద్ధి ప్రాధాన్యాయాలపై అయన మాట్లాడుతూ మానవ అనుభవాలను అర్థం చేసుకోవడమే నిజమైన విద్య అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సమస్య మూలాలు పేదరికం మరియు అసమానతలేనని వాటిని రూపుమాపే విధానాలు సమర్ధవంతంగా అమలు జరిగినా నాడు సమ్మిళిత సమాజం ఏర్పడుతుందన్నారు. అంత్యోదయ, పునర్ పంపిణీ సిద్ధాంత ప్రాతిపదికన అభివృద్ధి నమూనాలు అవసర మన్నారు. పేద ప్రజలు ఏనాడైతే వ్యవస్థలపై పట్టు సాధించి, నిర్ణయాది కారాల్లో భాగస్వాములు కావడమే నిజమైన అభివృద్ధి అన్నారు. వికసిత్ భారత్ 2047 సంపూర్ణ అభివృద్ధి లక్ష్యాలతో సమ్మిళిత సమాజం కొరకు ప్రాపంచీకరణకు ప్రత్యామ్నాయంగా స్థానిక నమూనాల పై దృష్టి సారించాలన్నారు. అనంతరం కెఎల్ రెడ్డి జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో జీవితాంతం తెలంగాణ కు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపుతూ, అస్తిత్వాన్ని నిలబెట్టిన విధానాన్ని వివరించారు. అనంతరం ఎంజియూ ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్ లో నూతనంగా చేరిన విద్యార్థులకు ఆయా విభాగాల విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంగ్లీష్, తెలుగు, హిస్టరీ మరియు టూరిజం, సోషల్ వర్క్, సైకాలజీ, ఎకనామిక్స్ కోర్సుల విశిష్టత, అవకాశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ఎం జి యు పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య కన్మంత రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, కేఎల్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంద్రారెడ్డి, ఆచార్య శ్రీనివాస్, ఆచార్య విజయబాబు, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప స్వాముల పూజలు

**కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త,**

మండల కేంద్రమైన కట్టంగూర్ ఆవాస ప్రాంతమైన ఎన్టీఆర్ నగర్లోని శ్రీ శివాంజనేయ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కందుకూరి రేవంత్ కుమార్ జన్మదిన సందర్భంగా కందుకూరి యాదయ్య ఎస్ఎల్ బి సి జూనియర్ కాలేజ్ లెక్చరర్ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గురు స్వాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశివాంజనేయ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ పూజారి నర్సింగోజు బిక్షమాచారి గురుస్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, సీనియర్ జర్నలిస్టు శేషరాజుపల్లి వీరస్వామి, చంద్రశేఖర్, శెట్టి స్వామి, గోపిశెట్టి గిరిబాబు స్వామి, సింగ శీను స్వామి, గంధమల్ల లక్ష్మీనారాయణ స్వామి, కందుకూరు ధర్మేశ్వర్, సైదులు స్వామి, నడికుడి సురేష్ స్వామి, అఖిల్ రెడ్డి, లక్ష్మీకాంత్ స్వామి, శ్రీనివాస్ రెడ్డి స్వామి, కర్నాటి నితిన్ స్వామి, వెంకన్న స్వామి, ఉయ్యాల సైదులు స్వామి, మధు స్వామి, సతీష్ స్వామి, పోలెబోయిన సైదులు స్వామి స్వామి, చిర్రబోయిన మల్లేష్ స్వామి, ముత్యాల మల్లేష్ స్వామి, సిరిగిరి లక్ష్మయ్య స్వామి, ధర్నబోయిన శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# భయ్యన్నను అభినందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



లంబాడీ జీవనశైలి, గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలను, ప్రతిబింబించే ఛాయా చిత్రాలు తీసి జాతీయస్థాయి అవార్డును సీనియర్ పత్రికేయులు భయ్యన్న అందుకోవడం అభినందనీయమని నకరే కల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. లంబాడిల జీవనశైలి పై సీనియర్ జర్నలిస్ట్ ఏళ్ల భయ్యన్న తీసిన ఛాయా చిత్రానికి జాతీయ స్థాయి అవార్డ్ వచ్చిన సందర్భంగా నకిరేకల్ లో ఎం ఎల్ ఏ వేముల వీరేశంను కలవడం జరిగింది. ఈ సందర్భంగా భయ్యన్న ను ఎమ్మెల్యే శాలువాతో సత్కారించి అభినందించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయలను ప్రతిబించే మరిన్ని చక్కటి ఛాయాచిత్రాలు తీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మెండే వెంకన్న, పోకల కరుణాకర్, చేరుపెల్లి శ్రీనివాస్, ఏళ్ళ వెంకన్నలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల ప్లాట్లను ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

**చిట్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మండలంలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల పట్టాలను అందించాలని కోరుతూ టియుడబ్ల్యూజే ఐజెయు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిజాన్ని నమ్ముకొని నిస్వార్ధంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు పాలకులు మాత్రం హామీలు ఇస్తున్నారని, అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయన్న అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలోనైనా తమకు ఇళ్ల పట్టాలను వెంటనే పంపిణీ చేసి తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం సానుకూలంగా స్పందిస్తూ ఇళ్లపట్టాలను పంపిణీ చేసేందుకు త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు యూనియన్ మండల అధ్యక్షుడు మెండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వెంకన్న పాల్గొన్నారు.

# మారయ్య మృతి పట్ల సంతాపం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** నార్కెట్పల్లి మండలంలోని జువ్విగూడెం (వెంకటేశ్వర్ల బాయి) గ్రామ సర్పంచ్ చింత అనిల్ పెద్దనాన్న చింత మారయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు. నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురకంటి జాన్ రెడ్డి,వార్డు సభ్యులు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి,అలుగుబెల్లి సాయి రెడ్డి,కోనేటి వెంకన్న, పులిగిల్ల రవి, చింత నరసింహ,చింత జానీ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

## సిపిఎం

**నల్గొండ టౌన్ డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

కొత్తగా పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కొత్తగా పెన్షన్లు ఇవ్వకపోవడంతో వితంతువులు వికలాంగులు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్న వారికి వెంటనే కొత్త పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా చేయుత పెన్షన్లు రెండు నుంచి నాలుగు వేలకు, వికలాంగుల పెన్షన్లు నాలుగు నుంచి 6000 వరకు పెంచుతామని ప్రకటించి రెండు సంవత్సరాలు పూర్తయిన నేటికీ పెంచకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే పెన్షన్లు పెంచాలని వృద్ధులు వికలాంగులకు వితంతువులు వృత్తిదారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. పెన్షన్లు ఇచ్చే పోస్ట్ ఆఫీస్ దగ్గర సదుపాయాలు లేక వృద్ధులు వికలాంగులు వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ చలికి



వణుకుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్లు ఇచ్చే పోస్ట్ ఆఫీస్ దగ్గర టెంట్లు, కుర్చీలు, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచుతూ ప్రభుత్వం ప్రకటించాలని లేనియెడల పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో వార్డులలో పెన్షన్ కు అర్హత కలిగిన పేదలందరినీ సమీకరించి త్వరలో మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం డి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, గుండాల నరేష్ ,అద్దంకి నరసింహ, గంజి నాగరాజు, కన్నెకంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# లెప్రసీ పెండింగ్ బిల్లులు, యూనిఫాంల విడుదల చేయాలి

## డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ కు వినతి



**నల్గొండ టౌన్ డిసెంబర్ 18, ప్రభాతవార్త:** నల్లగొండలో డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ బిఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత సిలివేరు ప్రభాకర్ బిఆర్టీయూ ఆశాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక ఆధ్వర్యంలో కలిసి లెప్రసి పెండింగ్ బిల్లుల విడుదల గురించి, పెండింగ్ యూనిఫాంల విడుదల గురించి, జాబ్ చార్ట్ ప్రకారం పనులు చేయించాలని ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ.. పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుజాత, జ్యోతి, ప్రమీల, సావిత్ర, పద్మ, లలిత, నీలావతి, శోభారాణి, శ్రీలత, దనమ్మ, స్వప్న, జ్యోతి, శ్రీలత, అనిత, అనసూయ, అలీఫా తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం అందించాలి

**కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు సున్నపు సైదులు మృతిచెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కొవ్వాకుల రాంబాబు, ఉపసర్పంచ్ నీలం సాయిలు, కల్లు గీత సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుడుగుంట్ల బుచ్చిరాములు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు గౌడ సంఘం మండల కోశాధికారి నీలం అంజయ్య, అనంతుల ప్రభాకర్, నీలం వెంకటేశ్వర్లు, చెవుగోని సాయిలు, అనంతల జానయ్య, కుక్కడపు రవి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

## నేడు అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** గోదా రంగనాయక స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాస ఉత్సవాలు మండలంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం నుండి ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు తెల్లవారుజామునే స్వామి వారి సన్నిధిలో తిరుప్పావై పాశుర పాఠన సేవ,విష్ణు సహస్రనామాలు, లక్ష్మీ సహస్రనామాలు, గోవింద నామాలు ఆలపిస్తూ భక్తులు స్వామి అమ్మవార్లను కొలుచుకుంటున్నారు. 30 రోజులు కొనసాగేటువంటి ఉత్సవాలు గోదా రంగనాయక స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంతో ముగుస్తాయి. ప్రతిరోజు నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గోదాదేవి ( ఆండాళ్) అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలాక్ష్మి దంపతులు తెలిపారు. భక్తులు ప్రత్యేకంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

## ఉలుపాల స్వప్న శేఖర్



**చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాత వార్త:** గ్రామ ప్రజలందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తీదేడు గ్రామ నూతన సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు..గురువారం ఆమె ఒక ప్రకటనను విడుదల చేసారు. 460 ఓట్ల మేజారిటితో అఖండ విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..గ్రామ ప్రజలందరికి అందు బాటులో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఫథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రజలందరి సహాకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తమని పేర్కొన్నారు. తనకు ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజలకు,తనకు సహాకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి కార్యాలయాలపై కాంగ్రెస్ దాడులపై ఖండన

**చిట్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ కార్యాలయాలపై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ దాడులు చేయడం భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ప్రజాస్వామ్య వాదులు అందరూ ఖండించాలని ఒక ప్రకటనలో కోరారు. ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును గాంధీజీ కలలుగన్న రామ రాజ్యం కోసమే వీ బీ జీ రాంజీ పేరును మార్చడం జరిగిందని ఈ పేరు మార్పుపై ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం సరికాదని అన్నారు.

# యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మేకల



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18**

నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన మందుల యాదమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. చెరువుగట్టు మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, వార్డు సభ్యులు ఖమ్మంపాటి వెంకటయ్యతో కలిసి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళు లర్పించిన వారిలో రేగటి వెంకటరెడ్డి,బాలం బిక్షం, గుంటి నరేష్, చీర మల్లేష్, మచ్చ లింగయ్య,మేకల కరుణాకర్ రెడ్డి, మల్ల శంకర్, వనం శంకర్, కట్ట బిక్షం, దాసోజు హరీష్, మోటే నాగరాజు, వనం రామలింగయ్య, వనం మోహన్ బాబు తదితరులున్నారు.

# మిత్రపక్షాల ఐక్యత వర్థిల్లాలి: సీపీఐ

**చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాత వార్త :**



పంచాయతీ ఎన్నికల్లో మిత్రపక్షాల ఐక్యతతోనే విజయం సాధ్యమైందని సీపీఐ సీనియర్ నాయకులు ఇద్ది రాములు పేర్కొన్నారు. చింతపల్లి నూతన సర్పంచ్ గా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి కాసారపు శ్వేత శ్రీనివాస్ లను గురువారం వారి నివాసంలో సీపీఐ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా సర్పంచ్ శ్వేత మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి నన్ను సర్పంచ్ గా గెలిపించిన చింతపల్లి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో చింతపల్లి గ్రామ సీపీఐ పార్టీ సభ్యులు షేక్ శంశోద్దిన్, ఎండి జావీద్, సిహెచ్ ప్రవీణ్ తదితరులు వున్నారు

# కేటీఆర్ ను సన్మానించిన చిరుమర్తి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** తెలంగాణ రాష్ట్రంలో మూడు దశలలో పూర్తయిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శాలువా కప్పి సన్మానించారు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.

## ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమైన అధికారులకు అభినందనలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించడంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించిన అన్ని శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు. ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పోలీస్, రెవిన్యూ, పంచాయతీ, విద్య శాఖల అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఓ.పీ.ఓ), మైక్రో అబ్జర్వర్లు, జోనల్ అధికారులు, రూట్ అధికారులు, హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, విద్యుత్ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తదితరులు సమన్వయంతో పని చేశారని పేర్కొన్నారు.అలాగే, ఎన్నికల సందర్భంగా వివిధ అంశాలపై విస్తృత కవరేజ్ అందించిన ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లె నేస్తం పరి సమాప్తం

### పంచాయతీల్లో కొనసాగిన హస్తం హవా
### జోరు పెంచిన బిఆర్ఎస్
### 3 గ్రామపంచాయతీల్లో నిలిచిన ఎన్నికలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:పంచాయతీ ఎన్నికలతో పల్లె నేస్తం రాజకీయ పోరు ముగిసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామీణ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కొనసాగించినప్పటికీ, పలు మండలాల్లో బీఆర్ఎస్ ఊహించని స్థాయిలో జోరు చూపి అధికార పార్టీకి గట్టి సవాలు విసిరింది. ఇక బీజేపీ ఉనికి మాత్రం నామమాత్రంగానే పరిమితమైంది.

**అంకెల్లో స్పష్టమైన తీర్పు..**

.ఉమ్మడి నల్గొండ జిల్లాలో పరిధిలోని 73 మండలాల్లో మొత్తం 1782 గ్రామపంచాయతీ స్థానాలకు గాను 1779 స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. వివిధ కారణాలతో మూడు గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిలిచిపోయాయి.

**వెలువడిన ఫలితాల్లో.**

.. కాంగ్రెస్ 1136 స్థానాలు,బీఆర్ఎస్ 475 స్థానాలు,సీపీఐ, సీపీఎం, ఇతరులు 145 స్థానాలు,బీజేపీ కి 22 స్థానాలుఈ ఫలితాలు గ్రామస్థాయిలో కాంగ్రెస్‌కు ఇంకా పట్టు ఉందని సూచించినప్పటికీ, బీఆర్ఎస్ తిరిగి బలపడుతున్న సంకేతాలను కూడా స్పష్టంగా చూపుతున్నాయి.

**హస్తం హవా.. కానీ పూర్తి ఆధిపత్యం కాదు..**

అధికార పార్టీగా కాంగ్రెస్ గ్రామపంచాయతీల్లో ఎక్కువ స్థానాలు దక్కించుకున్నా, అనేక చోట్ల గెలుపు తేడా స్వల్పంగా ఉండడం విశేషం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పల్లె అభివృద్ధి హామీలు కాంగ్రెస్‌కు కలిసొచ్చాయి. అయితే అభ్యర్థుల ఎంపికలో లోపాలు, అంతర్గత విభేదాలు కొన్ని మండలాల్లో పార్టీకి నష్టం తెచ్చాయి.

**బీఆర్ఎస్ జోరు .**

..ఎన్నికల ముందు పెద్దగా హడావిడి చేయని బీఆర్ఎస్, క్షేత్రస్థాయిలో గట్టి వ్యూహంతో ముందుకెళ్లింది. గతంలో గ్రామస్థాయిలో ఉన్న క్యాడర్, మాజీ ప్రజాప్రతినిధుల ప్రభావం, అధికార పార్టీపై ఉన్న అసంతృప్తి బీఆర్ఎస్‌కు బలంగా మారాయి. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో కాంగ్రెస్ 14 స్థానాలు కైవాసం చేసుకుంటే అదే తరహాలో బిఆర్ఎస్ 14 స్థానాలు, ఆత్మకూరు మండలంలో 13 స్థానాలు కాంగ్రెస్ కైవాసం చేసుకుంటే 9 స్థానాలు బిఆర్ఎస్, రాజపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ 10 స్థానాల కైవాసం చేసుకుంటే అదే బిఆర్ఎస్ పార్టీ 11 స్థానాలకు కైవాసం చేసుకుంది .పోచంపల్లి మండలంలో 10 స్థానాలను కాంగ్రెస్ కైవాసం చేసుకుంటే 9స్థానాలను బిఆర్ఎస్ కైవాసం చేసుకుంది .అదే వలిగొండ మండలంలో అధికార పార్టీ 17 స్థానాల కైవాసం చేసుకుంటే బీఆర్ఎస్ పార్టీ మరో అడుగు ముందుకు వేసి18 స్థానాలను కైవాసం చేసుకుంది. గుండాల మండలంలో 10 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటే అదే స్థాయిలో బిఆర్ఎస్ అధిష్టానం కైవాసం చేసుకుంది. నల్గొండ జిల్లా చండూరు మండలంలో కాంగ్రెస్ ఏడు స్థానాలను కైవాసం చేసుకుంటే అదే తరహాలో బిఆర్ఎస్ ఏడు స్థానాలను కైవసం చేసుకుంది .సూర్యాపేట జిల్లాలో మద్దిరాల మండలంలో కాంగ్రెస్ 8 స్థానాలను కైవాసం చేసుకుంటే బీఆర్ఎస్ ఏడు స్థానాలను, నూతనకల్ మండలంలో కాంగ్రెస్ ఏడు స్థానాలను కైవాసం చేసుకుంటే అదే బిఆర్ఎస్ పార్టీ అధికార పార్టీకి గట్టి పోటీని ఇవ్వడంతో పాటు అదనంగా మరో స్థానానికి కైవసం చేసుకుని ఎనిమిది స్థానాలలో గెలుపొంది కైవసం చేసుకుంది .జాజిరెడ్డిగూడెం మండలంలో 8 స్థానాలు కైవాసం చేసుకుంటే బీఆర్ఎస్ గట్టి పోటీ ఇవ్వడంతో పాటు మరో స్థానాన్ని అధికంగా కైవాసం చేసుకొని 9 స్థానాల్లో సత్తా చాటింది .ముఖ్యంగా కొన్ని మండలాల్లో అధికార కాంగ్రెస్‌ను అధిగమించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**బీజేపీకి నిరాశ.**

.జాతీయ స్థాయిలో ప్రభావం ఉన్నా, గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. కేవలం 22 స్థానాలకే పరిమితం కావడం పార్టీ గ్రామీణ వ్యూహంపై ప్రశ్నలు లేపుతోంది.

**రానున్న ఎంపీపీ , జడ్పిటిసి ఎన్నికలకు దిశానిర్దేశం**

..ఈ స్థానిక ఎన్నికల ఫలితాలు రానున్న ఎంపీపీ, జడ్పిటిసి ఎన్నికలపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. గ్రామపంచాయతీ స్థాయిలో గెలిచిన సభ్యుల మద్దతే మండల, జిల్లా స్థాయి అధికార సమీకరణకు కీలకం కానుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తన ఆధిక్యాన్ని నిలుపుకోవడంపై దృష్టి పెట్టగా, బీఆర్ఎస్ ఫలితాలను రాజకీయ పునరాగమనానికి పునాదిగా మార్చుకునే ప్రయత్నంలో ఉంది.

**గ్రామ రాజకీయాల్లో స్పష్టమైన సందేశం**

..ఈ ఎన్నికల తీర్పు ఒక విషయాన్ని మాత్రం స్పష్టంగా చెప్పింది .గ్రామస్థాయిలో ఓటరు ఇంకా అభివృద్ధి, వ్యక్తిగత పరిచయాలు, స్థానిక సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్టీ కంటే అభ్యర్థి బలం, కేడర్ పని తీరు కీలకంగా మారుతున్న పరిస్థితి కనిపిస్తోంది.మొత్తానికి, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ముగిసిన పంచాయతీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలకు ముందస్తు సంకేతాలుగా మారాయి. రానున్న రోజుల్లో మండల, జిల్లా స్థాయి ఎన్నికల పోరు మరింత ఉత్కంఠభరితంగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.

## భువనగిరి వార్త

## కొండమడుగు ఉప సర్పంచ్ గా అరిగే శ్రీధర్ ముదిరాజ్

**బీబీనగర్, డిసెంబర్ 18 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కొండమడుగు ఉపసర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండో వార్డ్ సభ్యులు అరిగే శ్రీధర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఉద్రిక్తల నడుమ కొండవ ాడుగు గ్రామ ఉపస ర్పంచ్ ఎన్నిక సాగింది. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని కొండమడుగు గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి చెందిన అభ్యర్థి కడెం పాండురంగం సర్పంచ్ గా విజయం సాధించారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ ఆరుగురు, టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు వార్డు సభ్యులు, ఒక సభ్యుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు పార్టీలకు సరైన మెజారిటీ లేకపోవడంతో ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యురాలిని కనిపించకుండా చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమె ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించకుండా నిరసన తెలిపారు. దీంతో అధికారులు పోలీసు బందోబస్తు నడుమ వార్డు సభ్యులను గ్రామపంచాయతీలోకి తీసుకెళ్లి ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ చెందిన వార్డు సభ్యురాలు ఓటుతో ఉప సర్పంచ్ ను కాంగ్రెస్ పార్టీకి చెందిన అరిగే శ్రీధర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారుల్యు ప్రకటించారు. మెజార్టీ సభ్యులు అరిగే శ్రీధర్ ను ఉప సర్పంచ్ గా బలపరచడంతో శ్రీధర్ ను ఉప సర్పంచ్ గా ప్రకటించారు. ఉప సర్పంచ్ ఎన్నిక గత కొద్దిరోజులుగా సాగిన ఉత్కంఠకు తెరదించారు.

## పల్లివాడ సర్పంచ్గా గెలుపొందిన శ్రీనివాస్ ను సన్మానించిన కేటీఆర్

**రామన్నపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని పల్లివాడ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన బి. ఆర్.ఎస్ అభ్యర్థి కంభంపాటి శ్రీనివాస్ ను గురువారం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టీ.ఆర్ వారి క్యాంప్ ఆఫీసులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వారు సూచించినట్లు శ్రీనివాస్ తెలిపారు. వారి వెంట నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఉన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన సూరేపల్లి వాసి సాలి ధనావత్

**యాదాద్రి భువనగిరి బ్యూరో**

భువనగిరి మండలం సూరేపల్లి గ్రామ పరిధిలోని ఆకు తోట బావి తండాకు చెందిన సాలి ధనావత్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టాను సాధించారు.బంజారా మౌఖిక సాహిత్యం"పై విస్తృత పరిశోధన చేసినందుకు గాను ఈ ప్రతిష్టాత్మక డిగ్రీని ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం అధికారికంగా ప్రకటించింది.యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. ఏలె విజయలక్ష్మి ృ పర్యవేక్షణలో, "యాదాద్రి జిల్లా బంజారా మౌఖిక కథలు – సమగ్ర అధ్యయనం" అనే అంశంపై సాలి ధనావత్ పరిశోధన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెను



శిష్యవాత్సల్యంతో ప్రోత్సహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు కాశీం, కమలాకర శర్మ, సూర్య ధనంజయ్, డా. ఎస్. రఘులకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు,అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ సర్పంచ్, ఉప సర్పంచ్లకు ఆత్మీయ సన్మానం

**హాలియా, ప్రజాతవార్త, డిసెంబర్ 18:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచి, ఉపసర్పంచ్ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఈనెల 20వ తేదీన హాలియా మున్సిపాలిటీలోని శ్రీ లక్ష్మీ ృనరసింహా గార్డెన్స్ లో నిర్వహిస్తున్నట్లు నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం ఒక ప్రకటంలో తెలిపారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి హాజరుకానున్నట్లు కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచ్లులు, వార్డు మెంబర్లు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు పాల్గొనాలని కోరారు.




# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలం ముల్కల కాలువ ఉపసర్పంచ్ గా షేక్ జానీపాషా ఎన్నుకున్నారు. గురువారం గ్రామంలో జరిగిన ఎన్నికల్లో వార్డు సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల సంఘం అధికారుల నుంచి ఎన్నికైనట్లు పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జానీ పాషా మాట్లాడుతూ గామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ భోగబోయిన రాజు యాదవ్, మాజీ ఎంపిటిసి రవీంద్ర



వరప్రసాద్, గుండెబోయిన జానకి రాములు, సకినాల హరిప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్వేతాజోష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి లింగంపల్లి వెంకన్న,వార్డు సభ్యులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్దేశకులు

**జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్**

**మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాత వార్త**

ఉపాధ్యాయవృత్తి పవిత్ర మైనదని, ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్దేశకులు అని ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్ అన్నారు. గురువారం బకల్ వాడి పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు, లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు గ్రహీత పీడి ఎడ్విన్ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త డాక్టర్ రాజు మాట్లాడుతూ సమాజానికి నడక నేర్పి ఉత్తమ సమాజ నిర్మాణానికి బాటలు వేసేది ఉపాధ్యాయ వృత్తి అన్నారు. విద్య తోనే వివక్ష వెనుకబాటు తనం అంతమవుతాయన్నారు. ఆ దిశగా ఎందరో విద్యార్థులకు బతుకు పాఠాలు నేర్పిన ఎడ్విన్ సేవలు స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి ఒకరు ఎడ్విన్ సార్ తనకు తల్లి దండ్రుల కన్నా ఎక్కువ అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సంఘం



ప్రధానకార్యదర్శి కొత్తపల్లి బాబు రావ్, డాక్టర్ రావిరాల అంజయ్య, కోడిరెక్క మట్టయ్య, ఆమోసు, చినపంగ గోపయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్,శ్రీరాములు, శ్రీనివాస్, పేరుపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిటిజన్లు న్యాయ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

నిరాధారణకు గురైన వృద్ధు ( సీనియర్ సిటిజన్) లు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐదవ జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి, మిర్యాలగూడ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఎక్స్ ఆఫీసియో చైర్మన్ కే వీ చంద్రశేఖర్ కోరారు. గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తల్లి దండ్రుల ఆస్తులు పంచుకున్న సంతానం వృద్ధాప్యంలో వారిని నిరధారణకు గురి చేయడం సరికాదన్నారు. సీనియర్ సిటిజన్లకు ఆర్థిక, ఆరోగ్య భరోసా కల్పించడమే లక్ష్యంగా లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బాధితులకు కేంద్రం తరఫున ప్యానెల్ అడ్వకేట్లు న్యాయ సహాయం అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్




అడ్వకేట్లు కొంక వెంకన్న, మేక కుమార్ రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య,లీగల్ వాలంటీర్ ధైద సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి 50 ఓట్లు

**ప్రజాస్వామ్యానికి నిలువెత్తు నిదర్శనం**

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 18(ప్రభాత వార్త)**



సమకాలీన రాజకీయాలు డబ్బు, ప్రభావంతో నడుస్తున్న ఈ రోజుల్లో నిజాయితీగా, ప్రజాసేవ లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలవడం సామాన్యులకు కష్టంగా మారింది. అయినప్పటికీ గ్రామ ప్రజల అవసరాలు, మౌలిక వసతులు, అభివృద్ధినే ప్రధాన అజెండాగా తీసుకుని మండల కేంద్రం అర్వపల్లిలో మీలా వెంకటేశ్వర్లు ఎన్నికల బరిలోకి దిగారు. ప్రజాస్వామ్యంపై నమ్మకంతో, స్పష్టమైన ధృక్పథంతో పోటీ చేసిన ఆయన, ప్రజాస్వామికవాది, విద్యావేత్త, చిరు వ్యాపారవేత్తగా గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రచారం నిర్వహించారు. గ్రామంలో కోతుల బెడద, ఉచిత మంచినీటి సదుపాయం, ప్రయాణికుల కోసం బస్టాండ్, డ్రైనేజీ సమస్యల పరిష్కారమే తన మొదటి లక్ష్యమని ఎన్నికల సమయంలో ఆయన తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ గడపగడపకు తిరిగి ఓట్లు అభ్యర్థించడంతో గ్రామంలో సానుకూల స్పందన లభించింది. ఎన్నికల ఫలితాల్లో ఆయనకు 50 ఓట్లు వచ్చినప్పటికీ, ఎలాంటి ప్రలోభాలు, డబ్బు, మద్యానికి లొంగకుండా ఓట్లు వేయడం ద్వారా ప్రజాస్వామ్యం ఇంకా బతికే ఉందని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్కు, అలాగే ఎన్నికైన వార్డు సభ్యులకు మీలా వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. తాను ఓడిపోయినప్పటికీ గ్రామ సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ, ఊరి అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనను నమ్మి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ వ్యాపారులకు అడ్డుకట్ట



**మాడుగులపల్లి, డిసెంబర్ 18ప్రభాత వార్త**

ఇటీవల మండల వ్యాప్తంగా, ఇందిరమ్మ ఇండ్ల సాకుతో, సందుట్లో సడెమియా అన్నట్లు అధికారులు, స్థానిక ఎన్నికల హడావుడిలో ఉండగా, మట్టి వ్యాపారులు ఇదే అదునుగా, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, ప్రభుత్వ ఆదాయనికి గండి కొడుతూ మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న మట్టి వ్యాపారులకు,అధికారులు అడ్డుకట్ట వేసినట్లు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇందుగుల గ్రామ రెవిన్యూ పరిధిలో గుట్టు చప్పుడు కాకుండా, అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఆర్ ఐ సత్యనారాయణ, జీ పి ఓ శ్రీనివాస్ రావు, మట్టిని తరలిస్తున్న వాహనాలపై, పోలీసులకు సమాచారం ఇవ్వగా అట్టి ఏపీ 22 వి 4854, ఏపీ 29 యూ 2623 నంబర్లు గల రెండు టిప్పర్ల డ్రైవర్ లు, పోనీ శ్రీను, కొమ్మురాజు శ్రీను లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మున్సిపాలిటీలో దోమల మందు పిచికారి చేయాలని కమిషనర్ కు వినతి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 18:**



హాలియా మున్సిపాలిటీలో దోమల మందు పిచికారి చేయాలని మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గా రెడ్డికి తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి గురువారం వినతిపత్రం అందజేశారు. హాల్లే మున్సిపాలిటీలో దోమల బెడద ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు విష జ్వరాలు బారిన పడుతున్నారని తక్షణమే మున్సిపాలిటీలో దొంగ పిచికారి చేయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వినతి పత్రంలో కోరారు.

# ఇద్దరు పేకాట రాయుళ్ల అరెస్ట్

**మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

పేకాట శిభిరం పై దాడి చేసిన మిర్యాలగూడ రూరల్ పోలీసులు గురువారం ఇద్దరు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు. సీఐ పీ ఎన్ డీ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.... మిర్యాలగూడ మండలం జాలుబాయితండాలో 8 మంది జూదగాళ్లు ఒక్క చోట చేరి పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో ఇద్దరు జూదగాళ్లు పట్టు బడగా, వారి వద్ద నుండి రూ.800 ల నగదు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# లీగల్ సర్వీస్ చైర్మన్ చొరవతో 15 సంవత్సరాల ఆధార్ సమస్యకు పరిష్కారం

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 18, ప్రభాత వార్త :

ఆధార్ కార్డు సమస్యలతో ప్రభుత్వం నుంచి పెన్షన్ రాక అనేక సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న ఒక నిరుపేద చూపులేని మహిళకు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఎం రాధాకృష్ణ చొరవ చూపి అధికారుల సహాయంతో ఆమెకు ఎట్టకేలకు ఆధార్ కార్డు ఇప్పించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. వివరాల్లోకి హుజూర్ నగర్ మండలంలోని లింగగిరి కి చెందిన వృద్ధురాలు మేడిమట్టమ్మ చిన్నప్పటి నుంచి కంటి చూపు లేకుండా ఉంది. మట్టమకు మేడి రాములతో వివాహం కాగా వృద్ధుడైన రాములు పింఛన్ తో వారి కుటుంబ పోషణ జరిగేది. మట్టయ్యకు 2000 సంవత్సరం నుంచి వృద్ధాప్య పెన్షన్ వస్తుండడంతో వారికి ఇబ్బంది లేకుండా జీవనం సాగించారు. అయితే అనారోగ్యంతో భర్త





రాములు చనిపోవడంతో తనకు పెన్షన్ కావాలని ఆమె అధికారుల చుట్టూ తిరిగిన చేతి వేలిముద్రలు అరిగిపోయి ఉండటం, ఐరిష్ ద్వారా పొందడానికి కంటి చూపు లేకపోవడంతో ఆధార్ కార్డు రాక పించను మంజూరు కాక అవస్థ లు పడుతుంది. అంతేకాకుండా అమె తన కుమార్తె కాంతమ్మ ను గరిడేపల్లి మండలం కాల్వపల్లి కి చెందిన వికలాంగుడైన సైదులకు ఇచ్చి వివాహం చేయగా మట్టమ్మ భర్త రాములు చనిపోయిన తర్వాత కుమార్తె అల్లుడు లింగగిరి కి వచ్చి ఆమె తో పాటే ఉంటున్నారు. మట్టమ్మ మాదిరిగా సైదులు కూడా వికలాంగుడు కావడంతో అతను కూడా ఏ పని చేయలేని పరిస్థితి లో కాంతమ్మ వ్యవసాయ కూలీ గా పనులు చేస్తూ తల్లిని భర్తను పోషించుతుంది. ఆధార్ కార్డు ఉంటేనే పింఛన్ మంజూరు చేస్తామని అధికారులు చెప్పడం తో వృద్ధ మహిళ మట్టమ్మ జిల్లా కలెక్టర్ నుంచి సంబంధిత అధి కారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో తన సమస్యను హుజూర్ నగర్ మండల న్యాయ సేవాధి కార సంస్థ చైర్మన్ డాక్టర్ రాధాకృష్ణ షౌహాన్ కు తెలియజేయగా ఆయన మాన వతా దృక్పథంతో స్పందించి యు ఐ డి హైదరాబాద్, జిల్లా కలెక్టర్, ఇతర సంబంధిత అధికారులతో మాట్లాడి వారం రోజుల్లో సమస్య ను పరిష్కరించి మట్టమ్మ కు ఆధార్ కార్డు మంజూరు అయ్యే లా కృషి చేశారు. గురువారం మట్టమ్మ కు మంజూరైన ఆధార్ కార్డును అందజేయగా ఆమె న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో, ఇతర సంబంధిత అధికారులు పాల్గొ న్నారు




## పంచాయతీ ఎన్నికల లో ఆధిపత్యాన్ని సాధించిన కాంగ్రెస్ పార్టీ

నేరేడుచర్ల డిసెంబర్ 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో గత ఎన్నికల కన్నా అధికంగా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులుసర్పంచులుగెలుపొందడంతో ఆధిపత్యాన్ని సాధించింది, గత ఎన్నికల లో బి ఆర్ఎస్ పార్టీ 9 గ్రామపంచాయతీలు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్రామపంచాయతీలు, సిపిఎం అభ్యర్థి ,స్వతంత్ర అభ్యర్థి, ఒక్కొక్క గ్రామ పంచాయతీలలో గెలుపొందారు, గత ఎన్నికల లొ మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా ఈ ఎన్నికల్లో నూతనంగా లాల్ లక్ష్మిపురం, జానల్ దిన్న నూతన గ్రామపంచాయతీలు ఏర్పడగా మొత్తం 19 గ్రామపంచాయతీలకు గాను పత్తేపురం, బూర్గుల తండా, పులగం బండ తండా గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది, బుధవారం16 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా 11 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ, 5గ్రామపంచాయతీలలో గెలుపొందాయి, మొత్తం 14 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ, 5 గ్రామపంచాయతీలు బి ఆర్ఎస్ పార్టీ గెలుచుకున్నాయి, కాంగ్రెస్ పార్టీ బొడల్ దిన్న, చిల్లెపల్లి, దిర్శించర్ల, జానల్ దిన్న, కల్లూరు, కందుల వారి గూడెం, లాల్ లక్ష్మీపురం, మేడారం, రోళ్ల వారి గూడెం, సోమవరం, ఎల్లారం, బి ఆర్ఎస్ పార్టీ బక్కయ్య గూడెం, దాచారం, ముకుందాపురం, పెంచికల్ దిన, వైకుంఠపురం గ్రామాలలో గెలుపొందాయి

## మూడు దశాబ్దాల తర్వాత దిర్శించర్ల కాంగ్రెస్ కైవసం

నేరేడుచర్ల డిసెంబర్ 18 ప్రభాతవా ర్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామపంచాయతీని కాంగ్రెస్ పార్టీ మూడు దశాబ్దాల అనంతరం కైవసం చేసుకుంది, ఈ గ్రామ పంచాయతీ ఏర్పాటైనప్పటినుండి నేటి వరకు రెండుసార్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది, 1994 సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉమ్మడి రామ నర్సింహారెడ్డి గెలుపొందగ 19942001 పదవి కాలం నిర్వహించారు, తర్వాత ప్రస్తుతం జరిగిన ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రి శ్రీను విజయం సాధించడంతో మూడు దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది, ఈ గ్రామపంచాయతీలో ఇప్పటివరకు కాంగ్రెసేతర సర్పంచులు చెన్నబోయిన సైదులు, బానోతులక్ష్మి, జొన్నలగడ్డ సైదులు, నన్నే పంగ వెంకటమ్మ, మాగంటి మాధవి లు గెలుపొందారు, బుధవారం జరిగిన ఎన్నికల లో కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీ లు పోటీ పడగా బి ఆర్ఎస్ అభ్యర్థికి1199 ఓట్ల తో పాటు 10 వార్డులు గెలుపొందగా కాంగ్రెస్ పార్టీ కేవలం 2 వార్డులలో విజయం సాధించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రి శీను 459 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం విశేషం, మూడు దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సాహంలో ఉన్నారు

## మేళ్ళచెరువు సర్పంచ్ గా బచ్చు పద్మావతి విజయం

మేళ్ళచెరువుడిసెంబర్18 ప్రభాతవా ర్త

మండల కేంద్రమైన మేళ్ళచెరువు బుధవారం అర్ధరాత్రివరకు కొనసాగిన గ్రామపంచాయితీ ఓట్ల లెక్కింపులో మేళ్ళచెరువు గ్రామపంచాయితీ సర్పంచ్ బచ్చు పద్మావతీశీనివాసరెడ్డి 1159 ఓట్ల భారీమేజార్టీతో గెలుపొందారు. 8675 ఓట్లు లెక్కించగా గెలుపొందిన బచ్చు పద్మావతీ శ్రీనివాసరెడ్డికి 4917 ఓట్లురాగా, ఓటమిచెందిన శాగంరెడ్డి పద్మగోవిందరెడ్డికి 3758 ఓట్లు



వచ్చాయి. గురువారం వార్డుసభ్యులంతా కలిసి పసుపులేటి నాగమణినాగేశ్వరరావును ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు. వార్డుసభ్యులుగా బోగాల శంభిరెడ్డి. 2 సైదిరెడ్డి, 3 పసుపులేటి నాగమణి, 4 జెనిగ పద్మ, 5 మాదుగుల వెంకటరమణ, 6 అబ్బాస్, 7 బత్తుల శివ, 8 జనిగ నవీంద్రసతీష్, 9 సీతారామయ్య, 10 మొర్రిమేకల బసవయ్య, 11 చడపంగు శ్రీకాంత్, 12 పసుపులేటి దుర్గాభవానీ, 13 బుస్సా ఉమా, 14 కిన్నెర సైదులు, 15 కందుల వినీల, 16 షేక్ ఆస్టాం ఎన్నికయ్యారు.

## వైభవంగా శ్రీవేంకటేశ్వరునికి తిరుప్పావడ సేవలు



మేళ్ళచెరువుడిసెంబర్18 ప్రభాతవా ర్త

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగరాకాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్సవ 3వ రోజు కార్యక్రమాలలో భాగంగా తిరుప్పావడ సేవలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరనభజనలు, గుడిసేవలు, తిరుప్పావై 3వ పాషురగానం, పఠనం, కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజ యశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో ఎన్నికైన ఉపసర్పంచులు

మేళ్ళచెరువు డిసెంబర్18 ప్రభాతవా ర్త

మండలంలోని16గ్రామపంచాయితీలలో గురువారం అన్నివార్డుల సభ్యులు సమావేశమై ఉప సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మేళ్ళచెరువు ఉపసర్పంచ్గా పసుపులేటి నాగమణి నాగేశ్వరరావు, వెంకట్రామాపురం షేక్ కరీంసాహెబ్, యర్రగట్టుతండ బాణోతు సైది, పేపల మాధవరం మల్రెడ్డి క్రిష్ణారెడ్డి, వెల్లటూరు అబ్బిరెడ్డి వెంకటరెడ్డి, హేమ్లాతండ ధారావత్ సుజాత, జగుతండ సాతులూరి భవానీవెంకట్రావు, కప్పలకుంటతండ బాణోతు ఉదయలక్ష్మి, దుబ్బతండ గుగులోతు సక్రు, కందిబండ రాగుల లింగయ్య, నల్లబండగూడెం తొడేటి లింగయ్య, మంగళికుంటతండ భూక్యా రమేష్, రేవూరు ఒరుగంటి దుర్గాభవానీ, రామాపురం రంగిశెట్టి వీరభద్రరావు, యతిరాజాపురంతండ ధారావతు బాలా,రామాంజనేయతండ కొర్రా లక్ష్మి ఉపసర్పంచులుగా ఎన్నికయ్యారు.

## అత్యధిక మెజార్టీ కల్లూరు, అత్యల్ప మెజార్టీ కందుల వారి గూడెం

నేరేడుచర్ల డిసెంబర్ 18 ప్రభాతవార్త





నేరేడుచర్ల మండలంలో కల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా మండలంలో అత్యధిక మెజార్టీ 891 ఓట్లతో చలసాని మంజుల, కందుల వారి గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఊటుకూరి మాధవరెడ్డి ఒక్క ఓటుతో గెలుపొందారు, కల్లూరు లో మొత్తం 1614 ఓట్లకు గాను 1409 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చలసాని మంజులకు 1105, బి ఆర్ఎస్ అభ్యర్థినందిపాటి నాగవేణి 214, నందిపాటి మోనిక 75, పల్లెపంగా దివ్యశ్రీ 2, కందుల వారి గూడెం గ్రామపంచాయతీలో మామ అల్లుళ్ల పోటీ పడగా మామ కందుకూరు సత్యనారాయణ రెడ్డి 396 ఓట్లు, అల్లుడు ఊటుకూరి మాధవరెడ్డి 397 ఓట్లు రాగా ఒక్క ఓటుతో విజయం సాధించారు

## వైభవంగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం

మేళ్ళచెరువు డిసెంబర్18 ప్రభాతవా ర్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభుశంభు లింగేశ్వర స్వామివారి ఆలయములో గురువారం మాసశివరాత్రి సంధర్భముగా శివపార్వ తుల కళ్యాణమ హోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. గణపతిఆరాధన, పుణ్యాహావా చనం, రక్షాబంధనం, శివపార్వ తులకు పలు రకాల పూలతో అలంకరణ, పట్టువస్త్రాలసమర్పణ, జిలకరబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, మంగళహారతులు, గుడిసేవలు, దైవనామస్మరణభజనలు, అన్నప్రసాదవితరణ, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కంచుకోటగా పాలకవీడు

పాలకవీడు,నవంబర్,18, ప్రభాతవార్త

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో 03 గ్రామాల్లో గుడుగుంట్ల పాలెం, హనుమయ్య గూడెం, మిగడుపాడు తండా, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఏకగ్రీవంగా.కాగా మిగిలిన 19 గ్రామాల్లో గెలిచిన సర్పంచులు వీరే , అలింగ పురం. బొమ్మన బోయిన సైదమ్మ, కాంగ్రెస్ , బెట్టేతండ. బుజ్జి మోతిలాల్ ,కాంగ్రెస్, బొత్తల పాలెం. అందే సుధారాణి ,కాంగ్రెస్, చెరువు తండా.బాణావత్ ,లక్ష్మీ, కాంగ్రెస్,దేవుల తండా బాణావత్, రమేష్, కాంగ్రెస్, రెబల్, గుండబో యిన గూడెం.యతం శ్రీను, కాంగ్రెస్, రెబల్, గుండ్ల పహాడ్ బాణావత్, సైదమ్మ , కాంగ్రెస్, జాన్ పహాడ్,. కెలావత్ కవిత. కాంగ్రెస్ జాన్ పహాడ్ దర్గా, భూక్య, చరణ్ నాయక్, కాంగ్రెస్, కోమటి కుంట. వడిత్య సునీత లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్, మహంకాళి గూడెం,. పిడమర్తిదాస్, కాంగ్రెస్, మూసి ఒడ్డు సింగారం. భూపాల్ రెడ్డి , నాగిరెడ్డి గూడెం,మంద నాగయ్య,బిఆర్ఎస్ పాలకవీడు. పల్లి సుజాత,స్వతంత్ర అభ్యర్థి, రాఘవ పురం.మూడు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ రావిపహాడ్, కొత్తపల్లి సుశీల కాంగ్రెస్ సజ్జపు ం. ఎరడ్ల సైదమ్మ, బిఆర్ఎస్ శూన్య పహాడ్ . రమావత్ నీమా నాయక్. కాంగ్రెస్,ఎల్లపురం.. సురేష్ కాంగ్రెస్ విజయం సాధించారు.

## ఫర్టిలైజర్ యాప్‌పై రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్





**ఆలేరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

ఆలేరు మండలంలోని కొలనుపాక రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల డీలర్లకు ఎరువుల పంపిణీలో పారదర్శకత తీసుకురావడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యేకమైన ఫర్టిలైజర్ యాప్ పై రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి అధ్యక్షత వహించగా, కొలనుపాక రైతు వేదిక నుంచి ఆలేరు మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. గత యాసంగి సీజన్‌లో యూరియా పంపిణీలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఈ యాప్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ. ఈ నెల 20వ తేదీ నుంచి ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి వస్తుందని, అదే తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని స్పష్టం చేశారు. రైతులు, డీలర్లు యాప్ వినియోగంలో పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో సుజాత, ఆలేరు మండలంలోని ఏఈవోలు, ఎరువుల దుకాణాల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## వినియోగదారునికి బాధ్యతలు, హక్కులు తెలియాలి...



**రాజాపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం డిసెంబర్ 24 పుష్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వినియోగదారుల దినోత్సవ వేడుక నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినియోగదారుల హక్కుల సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ నవీన్ శర్మ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ రామగిరి హరిబాబు, సి ఆర్ ఓ స్టేట్ జనరల్ సెక్రటరీ బొద్దుల నగేష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొనిమాట్లాడారు .వినియోగదారుడు అంటే ఎవరు వినియోగదారునికి సంబంధించిన బాధ్యతలు హక్కులు విధులు కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ కు సంబంధించిన 1986 చట్టం 2019 చట్టం గురించి హాజరైన వినియోగదారులందరికీ అవగాహన కల్పించారు. వస్తువు యొక్క నాణ్యత ప్రమాణాలు తెలుసుకోవడం ఎలా వినియోగదారులు ఫిర్యాదు ఎలా చేయాలి, కోర్టులో కేసులు ఎలా వేయాలి ఆన్లైన్ ద్వారా వినియోగదారులు ఎలా మోసపోతున్నారు ప్రకటనల ద్వారా వినియోగదారులు ఏ విధంగా మోసపోతున్నారు అనే అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. తెలంగాణ లో ఉన్న కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ వాలంటీర్స్ పాల్గొని వినియోగదారులకు జాతీయ వినియోగదారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఇర్ఫాన్ వినియోగదారుల హక్కుల సంస్థ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ బొద్దుల నగేష్ కుమార్ ని సత్కరించారు.

## ముక్కోటి ఏకాదశి అధ్యాయనోత్సవాల వాల్ పోస్టర్లు, ఆవిష్కరణ

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఈనెల 30 న నిర్వహింపబడు ముక్కోటి ఏకాదశి, అధ్యయనోత్సవాల సందర్భంగా గురువారం ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తేది సమయము కార్యక్రమ వివరములు అవగాహన నిమిత్తం సంబంధిత బ్రోచర్లు, పాంప్లెట్లు, వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రములను ఈవో వెంకట్రావు, ఆలయ చైర్మన్ నరసింహమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన



ప్రచార పత్రాలలో ముక్కోటి ఏకాదశి, అధ్యయనోత్సవాల పూర్తి వివరాలు, తేదీలు, ఏర్పాట్లు భక్తులకు అవగాహన కొరకు పొందుపరచబడినవి. ధర్మ ప్రచారములో భాగముగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో నిర్దిష్ట తేదీలలో శ్రీ స్వామి వారి కళ్యాణం వైభోత్సవాలు నిర్వహించబడ్డాయి, డిసెంబర్ మాసానికి సంబంధించిన మాసపత్రికను కూడా ఆవిష్కరించడమైనది. భక్తులందరూ ఈ పవిత్ర కార్యక్రమాలలో విశేష సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులవగలరని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు, ఉప ప్రధానార్చకులు లక్ష్మణాచార్యులు, ఏఈఓ గజవెల్లి రఘు, సూపర్డెంట్లు నటరాజ్, సీతయ్య, రాజన్ బాబు, ఎస్పీఎఫ్ ఆర్ఐ శేషగిరిరావు, జానకమ్మ తదితరులు ఉన్నారు.

## అన్నదాన విభాగంలో ఈవో తనిఖీ



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట దేవస్థానం కు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలంటూ గురువారం కొండకింద దేవస్థానం శాంత ఋష్య శృంగ అన్నదానం విభాగంలో ఈఓ వెంకట్రావ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం అన్నదానంలో క్యూలైన్ నిర్వహణ, భక్తులు వేచి ఉండే హాలులో భద్రతా ఏర్పాట్లు, అన్న ప్రసాద రుచి, నాణ్యత నిర్వహణ తీరు, మరియు పరిశుభ్రత పైన సమీక్షించారు. తనిఖీ సమయంలో భక్తులతో నేరుగా మాట్లాడి, అన్నప్రసాద రుచి, ఆహార నాణ్యత, సిబ్బంది ప్రవర్తన, నిర్వహణ అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అన్నదానం నాణ్యత, నిర్వహణ తీరుపై భక్తుల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ప్రతి భక్తుడికీ అసౌకర్యం కలగకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పరిశుభ్రతను మరింత మెరుగుపరచేందుకు ఎలక్ట్రిక్ క్లీనింగ్ వాహనాలను ఏర్పాటు చేసి, వాటిని వినియోగించాలని సూచించారు. అదేవిధంగా ఆలయంలో భక్తులకు అందిస్తున్న సేవలు, నిర్వహణపై భక్తులతో చర్చించారు. అన్నదానం హాల్లో కూర్చున్న ప్రతి క్యూలైన్‌లోని భక్తులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. అన్నదానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దాతల కౌంటర్ డోనర్ సెల్ ను తనిఖీ చేసి, విరాళాలకు సంబంధించిన రిజిస్టర్లు, క్యూఆర్ కోడ్ స్కానర్‌ను పరిశీలించారు.

వంటశాల స్టోర్ రూమ్ రికార్డ్స్ పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. దేవస్థానము అందిస్తున్న విశ్వసనీయ సేవలను భక్తులకు చేరవేస్తూ విశేషంగా విరాళాలు పెరిగి భవిష్యత్తులో నిత్య అన్నప్రసాదము మరింత మంది భక్తులకు చేరే విధముగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని బట్టి క్యూ వ్యవస్థలో అవసరమైన చోట సవరణలు చేయడానికి భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, వసతులను సమర్థవంతంగా వినియోగించాలి ఒదిగా సిబ్బందిని కఠినంగా హెచ్చరించారు. అన్నదానం భవనం ప్రవేశద్వారం వద్ద భక్తుల సౌకర్యం కోసం చెప్పుల స్టాండ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీటి శుద్ధి వ్యవస్థను పరిశీలించి, జల ప్రసాద నీటి స్వచ్ఛతను నిర్ధారించారు. అలాగే తాగునీటి నాణ్యత, భద్రతపై భక్తుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మహేష్ కుమార్, సూపర్డెంట్ శ్రీలత, ఇంచార్జ్ రవీందర్, ఎస్ పీ ఫ్ ఎస్ఐ రవి, సిసి వినోద్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పద్మకు సిపిఐ నాయకుల నివాళి

**కారేపల్లి: డిసెంబర్ 18 ప్రభాతవార్త**

సింగరేణి మండలం మాదారం సిపిఐ సీనియర్ నాయకులు స్వర్గీయ కొప్పెన వేలాద్రి కుమారుడు కేవీ విద్యానికేతన్ కరస్పాండెంట్ కొప్పెర రంగారావు సతీమణి కొప్పెర పద్మ చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సిపిఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు, పద్మ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ వైరా నియోజవర్గ ఇన్చార్జి ఎర్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, తదితరులు ఉన్నారు




## ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి...



**రాజాపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**

రాజాపేట మండలంలోని ఐకెపి నుండి గ్రామ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు కొనుగోలు కేంద్రాల ధాన్యం సేకరణ పూర్తి అయినట్లు ఏపీఎం బొమ్మ మురహరి తెలిపారు. గురువారం ఆయన వివరాలు చెబుతూ మొత్తం మండలంలో ఐదు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రఘునాథపురం, జాల, దూది వెంకటాపురం, నమిల, పారుపల్లి గ్రామాల పరిధిలో డిఆర్డిఏ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగాయన్నారు. మొత్తం 64,605 బస్తాల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయగా ఏ గ్రేడ్ ధాన్యం 62,307 బస్తాలు కాగా, కామన్ గ్రేడ్ 1408 బస్తాలు, సోనా ఏ గ్రేడ్ 890 బస్తాల ధాన్యం, 592 మంది రైతులు తాము పండించిన 25, 842 క్వింటాళ్ల ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేసినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు బొమ్మ మురహరి వివరించారు.

## నిబంధనల ప్రకారమే ఉపసర్పంచ్ ఎన్నిక...

**.. రాజాపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**



మండలం బొండుగుల గ్రామ ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తిగా ఎన్నికల నియమావళి ప్రకారమే కొనసాగిందని ఓటమి జీర్ణించుకోలేక నిరాధార ఆరోపణలు చేస్తున్నారని సర్పంచి పయ్యావుల ఎల్లయ్య, ఉపసర్పంచి ఆబిద్ లు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన ఎన్నికల అధికారి పూర్తి నిబంధనల ప్రకారం 12 మంది వార్డు సభ్యుల, సర్పంచ్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించినట్లు వివరించారు. ఉప సర్పంచి పదవి కోసం టిఆర్ఎస్ తరపున అబ్దుల్ ఆబిద్, బిజెపి కి చెందిన అభ్యర్థి రమేష్ లు పోటీ చేయగా అబ్దుల్ ఆబిద్ కు 7 ఓట్లు రమేష్ కు 5 ఓట్లు లభించినట్లు వివరించారు. ఇట్టి ఎన్నిక అధికారులు నిబంధనల ప్రకారం కొనసాగించి పూర్తి సాక్షాదారాలను ఫోటోలు, వీడియోలు ద్వారా ఉన్నతాధికారులకు కూడా పంపినట్లు చెప్పారు. అందరి సమక్షంలోనే ధ్రువీకరణ పత్రాన్ని ఉపసర్పంచిగా ఎన్నికైన అబ్దుల్ ఆబిద్ కు ఎన్నికల అధికారి అందజేసినట్లు చెప్పారు. తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

## సొంత డబ్బుతో బోరు వేయించిన బొందుగుల సర్పంచి.

**రాజాపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో ప్రజలకు అవసరమయ్యే నీటి సమస్య తీర్చేందుకు సొంత డబ్బు తో బోరు వేసినట్లు సర్పంచి పయ్యావుల ఎల్లయ్య తెలిపారు. కొన్ని పరిస్థితుల వల్ల గ్రామంలో నీటి సమస్య తలెత్తడంతో ప్రజల ద్వారా తన దృష్టికి వచ్చిన వెంటనే బోరు వేసి పైప్ లైన్ ద్వారా నీటిని అందిస్తున్నట్లు చెప్పారు. అయ్యావుల ఎల్లయ్య వెంటనే స్పందించి సమస్య పరిష్కారం కోసం సొంత నిధులు వెచ్చించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. పలు పార్టీల నాయకులకు కూడా ఎల్లయ్యను ప్రశంసించారు.



## లేబర్ కోడులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తాం

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

:మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జనవరి నెలలో అన్నీ జాతీయ కార్మిక సంఘాలతో కలుపుకొని పోరాటాలు ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె ఈశ్వరరావు అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ సిఐటియు జిల్లా కార్యాలయం లో జరిగిన ఆఫీస్ బేరర్స్ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల తరబడి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడులను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నాడని ఈశ్వర్ రావు అన్నారు.దేశం లో నయా ఫాసిస్టు విధానాలు అమలు చేస్తూ కార్మికులను మతం పేరుతో విభజిస్తూ లౌకిక విధానాలను తుంగలో తొక్కుతున్నాడని ఆయన వాపోయారు.రోజుకు 12 గంటల విధానాన్ని ప్రవేశ పెట్టీ వేతనాలు పెంచకుండా కార్మికుల నిజ వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం శ్రమ దోపిడీ



చేస్తుందన్నారు.దేశం లో స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయని ప్రభుత్వం మోదీ ప్రభుత్వం అన్నారు.నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయకుండా ఉన్న ఉద్యోగాలు కుదిస్తూ ఉన్నారని ఈశ్వర రావు అన్నారు.రానున్న రోజుల్లో కార్మిక సంఘాలు ఐక్యమై మరో సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాల్సిన పరిస్థితులు ఆసన్నం అయ్యాయని ఈశ్వర రావు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కె వెంకటనారాయణ నెమ్మాది వెంకటేశ్వర్లు, చెరుకు ఏకలక్ష్మి, ఎం రాంబాబు, శీలం శ్రీను,వటేపు సైదులు, తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త

## ఆర్థిక సాయం అందజేత



**మోతె డిసెంబర్ 18 ప్రభాత వార్త.**

.మండలము లోని అన్నారిగుడెం గ్రామానికి చెందిన కొత్తపెల్లి కోటమ్మ (62) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యువకులు,పెద్దలు ముందుకొచ్చి మృతురాలి కుటుంబానికి రూ.6,200 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా నిలిచారు.

## ప్రమాణం ముందే పునాది త్రాగునీటికి పరిష్కారం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 18 (ప్రభాత వార్త)**

రామన్నగూడెం గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ప్రమాణ స్వీకారం చేయకముందే చర్యలు చేపట్టారు. గత రెండేళ్లుగా పడావుపడి నిరుపయోగంగా ఉన్న చెలిమ బావిని పూర్తిస్థాయిలో శుభ్రం చేసి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. గత వందేళ్లుగా గ్రామంలోని ప్రతి ఇంటికి మంచినీటిని అందించిన ఈ బావి నిర్లక్ష్యం కారణంగా మురుగు నీటితో నిండి దుర్వాసన రావడంతో గ్రామస్తులు వినియోగం నిలిపివేయగా, ప్రస్తుతం పునరుద్ధరణ పనులు పూర్తి చేశారు. అలాగే గ్రామంలోని బోరు బావికి కాలిపోయిన మోటారు స్థానంలో నూతన మోటారును బిగించి నీటి సరఫరా ప్రారంభించారు. ప్రమాణానికి ముందే గ్రామ సమస్యపై స్పందించిన సర్పంచ్ చర్యలకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవిందర్, వార్డు సభ్యులు తవిటి సైదులు, శారద నాగరాజు, ముఢావత్ తనేష్ స్రవంతి, మర్రి లతీఫ్, గంట రవి, మాగి మీనాక్షి , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యం

**మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి.**

**సూర్యాపేట, డిసెంబర్18, ప్రభాతవార్త:**



ప్రజలు తమ ఇంటి పరిసరాలు, పని చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యకరమైన జీవితం పొందగలుగుతారని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో ఆయన విద్యార్థినిలతో కలిసి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పరిశుభ్రత కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు, ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతగా భావించి స్వచ్ఛతను పాటించాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, తడి చెత్త, పొడి చెత్తను వేరుచేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాల్లో చెత్త నిల్వ లేకుండా చూసుకోవడం వంటి అంశాలు వివరించారు. పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, కాలానుగుణ జ్వరాలు నివారించవచ్చని సూచించారు.విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని, కళాశాలలు స్వచ్ఛతకు ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కళాశాల ప్రాంగణంలో శ్రమదానం చేసి చెత్తను తొలగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, యేనేపల్లి యాదగిరి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరిశుభ్రత ద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ, బాధ్యతా భావం పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## గురుకులాల్లో 5-9వ తరగతుల ప్రవేశాలకు దరఖాస్తులు

**జాజురెడ్డిగూడెం, డిసెంబర్ 18 (ప్రభాత వార్త)**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటనను గురుకుల విద్యాలయాల సంస్థ విడుదల చేసింది. ఈనెల 11 నుంచి జనవరి 21 వరకు ఆన్లైన్లో రూ.100 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష ఫలితాల అనంతరం విద్యార్థుల మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని వెల్లడించారు.మరింత సమాచారం కోసం 040 23391598, 04023328266, 04024734899, 8333800221, 9494500180 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యార్థుల ఎంపిక, ప్రవేశాలు పాత ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జరుగుతాయని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కుల, ఆదాయ ధృవపత్రాలు, పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్,




ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు సంబంధిత ధృవపత్రాలు సమర్పించాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని గురుకులాల ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్. వెంకటేశ్లు పత్రికా విలేకరులకు తెలిపారు.

## అనర్హత పై రాజ్యాంగ ఉల్లాంగాణకు పాల్పడిన అసెంబ్లీ స్పీకర్

**తుంగతుర్తి. డిసెంబర్ 18. (ప్రభాత వార్త)**

శాసన సభ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తు పై గెలిచిన శాసన సభ్యులు 10 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం పై స్పీకర్ అనర్హత వేటు వేయాల్సి ఉండగా రాజ్యాంగ ఉల్లంగనకు పాల్పాడుతు అనర్హత పిటిషన్ లను రద్దు చేయడం సరియైంది కాదనీ బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు స్పీకర్ ను నిర్ణయం తీసుకొమ్మని ఆదేశం ఇచ్చినప్పటికి ముఖ్యమంత్రి సూచన మేరకు పిటిషన్లు రద్దు చేయడం సరి కాదనీ అన్నారు. ఇంతటితో ఆగి పోదు బి ఆర్ ఎస్ పోరాటం పది మంది పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవీ రద్దు అయ్యేంత వరకు హైకోర్టు. సుప్రీంకోర్టు ల ద్వారా చట్టపరమైన పోరాటం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకత్వం కొనసాగిస్తదని అన్నారు. ఆయనతో పాటు రాములు వెంకటేశ్వర్లు ఉన్నారు

## జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**తుంగతుర్తి . డిసెంబర్ 18. (ప్రభాత వార్త)**

21న జాతీయా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా గురువారం లో ప్రకటనలో తెలిపారు. పోలీస్ స్టేషన్లో కేసులో ఉన్న ప్రతి కక్షిదారుడు ఈ జాతీయ లోక్ అదాలత్ వినియోగించుకోవాలని కోరారు.

## బిఆర్ ఎస్ సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**తుంగతుర్తి. డిసెంబర్ 18. (ప్రభాత వార్త)**



మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి తునికి సాయిలు గౌడ్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తునికి సాయిలు గౌడ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, వివిధ వార్డు మెంబర్లు గుండగాని అనిల్, పుల్లూరి సాయమ్మ, దాసరి మంజుల, దేశబోయిన కేతమ్మ, మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశబోయిన హరీష్ యాదవ్, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు రచ్చ నవీన్, జక్కి సతీష్ గౌడ్, గుండగాని ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వార్త



## పాలక వీడు ఉపసర్పంచ్ లు వీరే

**పాలకవీడు, నవంబర్,18, ప్రభాతవార్తా**

పాలకవీడు మండలంలో ఉప సర్పంచులు గా ఎన్నికైన వారు అలింగాపురం ఉప సర్పంచ్ పరంగి ప్రభుదాస్, బెట్టేతండ, బండవత్ కిషన్, బోత్తలపాలెం క్రిష్టిపాటి సైదిరెడ్డి, చెరువు తండా ,బాణావత్ చంద్రకళ, దేవుల తండా బానోతు బుజ్జి, గుడుగుంట్ల పాలెం దిద్దికుంట్ల సృజన, గుండెబోయిన గూడెం సప్పిడి సైదులు, గుండ్లప హాడ్ మహమ్మద్ వాజీద్, హనుమయ్య గూడెం ఒంటెద్దు సైదిరెడ్డి, జాన్ పహాడ్ షేక్ సైదాబి, జాన్ పహాడ్ దర్గా, భుక్య నాగరాజు, కోమటికుంట అవిరబోయిన మాధవి, మహంకాళి గూడెం కల్లూరి ప్రశాంత్, మిగడంపాడు తండా, భూక్య సక్రు, మూసిఒడ్డు సింగారం చిలక ఉమా, నాగిరెడ్డి గూడెం మర్రి రమణ, పాలక వీడు మేకల లక్ష్మీ, రాఘవపురం బుడిగే సైదులు, రావిపహాడ్ గడ్డం సునీత, సజ్జపురం మేదల నాగరాజు, శూన్య పహాడ్ సపవత్ నాగునాయక్, ఎల్లాపురం షేక్ అజీమ్ లు ఉప సర్పంచ్ లుగా ఎన్నికయ్యారు.



## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త 0**

:మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ



లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహి స్తున్నారు. మూడవరోజు గురువారం ఉదయం 5 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ, శ్రీకృష్ణ గోదా అష్టోత్తర శతనామావళి, సేవా కాలం, ఆరిగింపు, మంగళ శాసనం, పాసురు తాత్పర్యం, పల్లకి సేవ, తదుపరి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, యరగాని పూర్ణ, యరగాని నాగరాజు, నరేష్, సతీష్, వెంకట సత్యనారాయణ, ఎం లక్ష్మి, పుష్పలత, అరుణమ్మ, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు సస్పెన్షన్

**హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 18 , ప్రభాతవార్త :**

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసి ఓటమికి కారకులైన పలువురు కాంగ్రెస్ పార్టీ లీడర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి ప్రకటనలో తెలిపారు. గురువారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. గ్రామానికి చెందిన కట్ట రమేష్ కాంగ్రెస్ పార్టీ నుంచి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా గ్రామానికి చెందిన చావా వీరభద్రరావు, బాస రామారావు, నకిరేకంటి అప్పారావు, పోతబత్తిని శ్రీను, దగ్గుపాటి నాగరాజు, రచ్చ సంజీవ గాంధీ, వడిగ నాగార్జున, కుక్కడపు చిన్న ఉసి బాబు లు పార్టీ అభ్యర్థి కాకుండా మరో పార్టీ కి చెందిన అభ్యర్థికి అనుకూలంగా పనిచేసి పార్టీ క్యాండిడేట్ ఓటమికి కారకులైయ్యారని వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు . ఎవరైనా పార్టీ కి వ్యతిరేకంగా పని చేస్తే వారిపై చర్యలు తీసుక్నున్నట్లు ఆయన హెచ్చరించారు . సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రాజు , కట్టా రమేష్, కట్టా గోపాలరావు, కుక్కడపు శ్రీనివాసు , పోతబత్తిని ప్రసాదు, పోతబత్తిని శ్యాంబాబు, నకరేకంటి కర్నేషు, పోలబోయిన గోవిందు, సురభి బిక్షం , కొల్లూరు నరసయ్య, పోతబత్తిని కాంత, మేదర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నిరసన ర్యాలీ


**ప్రభాతవార్త సుబేదారి:**

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ నాయిని రాజేందర్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ రోజు హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ గారు, రాహుల్ గాంధీ గారిపై ఈడీ ద్వారా వేధింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో, ఆ కేసుల్లో ఢిల్లీ కోర్టు ఈడీ చర్యలను తప్పుబట్టిన అంశాలను ప్రజలకు వివరించేందుకు ఈ ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిపక్ష గొంతులను అణిచేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ చర్యలపై గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తాయని తెలిపారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, లైబ్రరీ చైర్మన్ అజీజ్, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు; కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీ రాజాలీ, మామిండ్ల రాజు, దేవరకొండ విజయలక్ష్మి ్మ సురేందర్; బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంకుష్; జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ; ఎస్సీ సెల్ చైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ, పులి అనిల్, బిసి సెల్ చైర్మన్ విక్రమ్, గుంటి స్వప్న, సమత, నసీం జా మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు ు పాల్గొన్నారు.

## సోమవారిగూడెం ఉప సర్పంచ్ గా ఎన్నిక

**నిడమనూరు ప్రభాతవార్త డిసెంబర్ 18**





సోమవారిగూడెం సింగం చంద్రయ్యను ఉపసర్పంచిగా ఎన్ను కున్నారు. గురువారం గ్రామంలో 8 వార్డులు ఉండగా కాంగ్రెస్ మూడు గెలుచుకోగా బిఆర్ఎస్ పార్టీ ఐదు వార్డులు గెలుచుకుంది. ఉప సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఐదు వార్డుల సభ్యులు గైర్ హాజర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మూడు వార్డు సభ్యులు హాజరు కావడంతోపాటు సర్పంచ్ చరక సంధ్య హాజరు కావడంతో మెజారిటీ బలం ఉన్నందున ఉప సర్పంచ్ గా సింగం చంద్రయ్యను ఎన్నుకున్నారు. ఎన్నుకున్నట్లు నిడమనూరు ఎంపీడీవో హిమబిందు తెలిపారు.

## ఆలయానికి ఇత్తడిగంట బహుకరణ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18**

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని వందేళ్ల చరిత్ర గల శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు బిళ్ళకంటి శ్రీకాంత్ గీత దంపతులు రూ. 10000/ విలువగల 10 కేజీల ఇత్తడిగంటను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి వేదాశీస్సులు అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి అన్ని సదుపాయాలు సమకూర్చేందుకు సహకరించాలని ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఐతరాజు రమేష్, సామ కొండల్ రెడ్డి, బెల్లి దశరథ, కొప్పు నరసింహ, అర్చకులు కారంపూడి వెంకటాచారి, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18 నార్కట్పల్లి**

మండలం లోని గోపులాయి పల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం, శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం లో మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండపైన గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంలో గురువారం అంగరంగ వైభవంగా శాస్త్రక్తంగా వేదమంత్రోచ్చరణల మధ్య నిర్వహించబడింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు, కార్యనిర్వహణ అధికారి చిట్టేడి వెంకట్ రెడ్డి ల పర్యవేక్షణలో భక్తుల హరనామస్మరణల మధ్య కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలోయాదగిరి రావు, వళ్ళాల చంద్రయ్య దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతినెల మాస శివరాత్రి రోజు, ఆరుద్ర నక్షత్రం రోజు, పౌర్ణమి అమావాస్య రోజులలో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున భక్తులు ఆయా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు కార్యనిర్వహణ అధికారి చిట్టేడి వెంకట్రెడ్డి కోరారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**ఐనవోలు, ప్రభాతవార్త**

మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్ ,బుర్ర కళ్యాణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు బుర్ర రాజ్‌కుమార్ గౌడ్ స్థానిక కాం గ్రెస్ నాయకులతో కలిసి ఇరు బాధిత కుటుంబ సభ్యులను గురువారం పరమర్శించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ పరామర్శలో గ్రామ సర్పంచ్ ఆకులపెల్లి స్వాతి, గ్రామ పార్టీ అద్యక్షుడు బు చ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొమ్మినేని రాకేష్ రెడ్డి, బుర్ర రాజశేఖర్ గౌడ్, వల్లాల నాగ య్య, బుర్ర యాదగిరి, ఆరెల్లి లక్ష్మయ్య, ఎల్లకుమార్, రంగా రెడ్డి, బాలమల్లు, బర్ల యాద గిరి, ఆకులపెల్లి యాకయ్య, మూడిక రాజు, బర్ల కొముర య్య తదితరులు పాల్గొన్నారు

# హోరాహోరీ పోటీలో కాంగ్రెస్ దే హవా

**కల్మలచెరువులో రాత్రి ll గంటల వరకు హైడ్రామా**

**అప్పన్నపేటలో ఘర్షణ మాజీ సర్పంచ్ పై ఒక వర్గం దాడి**


**మెజారిటీ సర్పంచులను కైవసం చేసుకున్న కాంగ్రెస్**

గరిడేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :

గరిడేపల్లి మండలంలో మూడు చోట్ల మినహా సర్పంచి ఎన్నికల పర్వం ప్రశాంతంగా ముగిసింది. కల్మలచెరువు లో కౌంటింగ్ ముగిసిన అనంతరం రాత్రి 11 గంటల దాకా హై డ్రామా చోటుచేసుకుంది. బి ఆర్ ఎస్ అభ్యర్థి 9 ఓట్లతో విజయం సాధించినట్లు ప్రకటించగా, కొద్దిసేపటి అనంతరం రీకౌంటింగ్ పెట్టాలంటూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆందోళనకు దిగారు. రాత్రి 11 గంటలకు దాటే సమయం వరకు పోలింగ్ సిబ్బంది పోలీసులు కల్మలచెరువులోని ఉండాల్సి వచ్చింది. ఒక్కసారిగా కల్మలచెరువులో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు ఆందోళనకారులకు నచ్చచెప్పి బ్యాలెట్ బాక్సు లను బందోబస్తు మధ్య తరలించారు. ఇక అప్పన పేటలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 34 మెజారిటీతో విజయం సాధించినట్లు ప్రకటించిన అనంతరం ఘర్షణ చోటుచేసుకుంది. కౌంటింగ్ నిర్వహించిన కేంద్రంలోనే కౌంటింగ్ ఏజెంట్ పై ఒక వర్గం దాడి చేశారు. దీంతో గ్రామంలో ఇరు వర్గాల మధ్య దర్శన వాతావరణం నెలకొంది. గరిడేపల్లి ఎస్ఐ నరేష్ హుటాహుటిన పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఇక మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో 7 ఓట్ల మెజారిటీతో బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించినట్లు ఫలితం ప్రకటించిన అనంతరం అధికార కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఆందోళనకు దిగారు. పోలింగ్ నిర్వహణ అధికారులు పోలీసులు కుమ్మక్కై కౌంటింగ్ ఫలితాలు తారుమారు చేశారని ఆరోపిస్తూ కొద్దిసేపు ధర్నా చేశారు. ఎస్ఐ నరేష్ ఆందోళనకార్లకు నచ్చజెప్పి విరమింప చేశారు. ఈ



మూడు గ్రామాలలో మినహాయించి మండలంలోని మిగిలిన అన్ని గ్రామపంచాయతీ ఎన్నికలు, కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసింది.



మండలంలో మొత్తం 33 గ్రామ పంచాయతీలు ఉండగా, 8 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగిలిన 25 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీలలో 7 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. కోదండరామపురం గ్రామపంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలు జరిగిన 25 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 22 మంది అభ్యర్థులు విజయం సాధించగా, బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన ఏడు మంది అభ్యర్థులు ఏం సాధించారు. వీటితోపాటు సిపిఐ బలపరిచిన ఇద్దరి పేర్లు సర్పంచులుగా ఎన్నికగా, ఇండిపెండెంట్గా పోటీ చేసిన మరో ఇద్దరు అభ్యర్థులు సర్పంచులుగా ఎన్నికయ్యారు. మండలంలో సర్పంచులుగా విజయం సాధించిన అభ్యర్థులు వీరే : రంగాపురం కట్ట కళ్యాణి (సిపిఐ), కొత్తగూడెం, నకరికంటి సుధ నాగరాజు (బి ఆర్ ఎస్), ఎల్బీనగర్, బోధ సైదిరెడ్డి (బి ఆర్ ఎస్), లచ్చ తండా వాంకుడోత్ శారద రవి (స్వతంత్ర అభ్యర్థి), కొండాయిగూడెం కందుల మంగమ్మ కోటిరెడ్డి (కాంగ్రెస్), చిన్న గారకుంట తండా మాలోతు సుధాకర్ (కాంగ్రెస్ రెబల్), పరెడ్డిగూడెం కేతేపల్లి నరసయ్య (కాంగ్రెస్), శీతల తండా గుగులోతు బుజ్జి లకు పతి (కాంగ్రెస్), రామచంద్రాపురం బొలిశెట్టి లక్ష్మమ్మ (బి ఆర్ ఎస్), సర్వారం చింతకాయల వినోద నాగేశ్వర్ రావు (స్వతంత్ర అభ్యర్థి), గార కుంట తండా బానోతు అరుణ రమేష్ (కాంగ్రెస్), కీతవారిగూడెం బోల్లెపల్లి రామనాథం (బి ఆర్ ఎస్), కుతుబ్బిషాపురం ఆకుల కృష్ణ (కాంగ్రెస్), గడ్డిపల్లి మా శెట్టి నాగలక్ష్మి శ్రీహరి (బి ఆర్ ఎస్), గరిడేపల్లి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య (కాంగ్రెస్), పొనుగోడు కటకం వేణు (కాంగ్రెస్), గానుగ బండ కడియాల పద్మ అప్పయ్య (సిపిఐ), అప్పన్నపేట నందిపాటి కవిత జానయ్య (కాంగ్రెస్), వెలిదండ జనగాని సాంబయ్య (కాంగ్రెస్) కోనాయి గూడెం సకినాల సైదమ్మ (బి ఆర్ ఎస్), తాళ్ల మల్కాపురం కుర్ర మహేష్ (కాంగ్రెస్), కాచ వారి గూడెం కాచారపు నరసింహారావు (కాంగ్రెస్), రేగుల గడ్డ తండా బానోతు సరోజ నాగేశ్వరరావు (కాంగ్రెస్), కట్ట వారి గూడెం కీత వెంకటేశ్వర్లు (కాంగ్రెస్) సర్పంచులుగా ఎన్నికయ్యారు.

## మేళ్ళచెరువు మండలంలోని సర్పంచులు



మేళ్ళచెరువ డిసెంబర్18 ప్రభాతవా ర్త

మండలంలోని గ్రామపంచాయితీల ఓట్ల లెక్కింపు కార్యక్రమం బుధవారం అర్ధరాత్రి ముగిసింది. ఉమ్మడి జిల్లాలోని అతిపెద్ద గ్రామమైన మేళ్ళచెరువు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి 1159 ఓట్ల మేజార్టీతో గెలుపొందారు. వెంకట్రామాపురం సర్పంచ్ బేతా రామిరెడ్డి, యర్రగట్టుతండ సోమిరెడ్డి వీరారెడ్డి, పేపలమాధవరం కుక్కల కనకయ్య, వెల్లటూరు కాటిబోయిన భవానీసత్యనారాయణ, హేమ్లాతండ భూక్యా అరుణరమేశ్, జగ్గుతండ బాణోతు మంజుల సుధాకర్, కప్పలకుంటతండ భూక్యా శ్రీనివాసనాయక్, దుబ్బతండ బాణోతు సైదా, కందిబండ గాయం త్రివేణిగోపిరెడ్డి, నల్లబండగూడెం తొడేటి గోపిక్రిష్ణ, మంగళికుంటతండ బాణోతు నాగమణి వెదరవి, రేవూరు జువ్వెనబోయిన గురవయ్య, రామాపురం కొత్తపల్లి నాగులుమీరా, యతిరాజాపురంతండ భూక్యా స్వామి, రామాంజనేయతండ లకావతు సైదమ్మ రాములు సర్పంచులుగా ఎన్నికయ్యారు.

## నేరేడుచర్ల మండల ఉప సర్పంచ్ లు వీరే

నేరేడుచర్ల డిసెంబర్ 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు ఎన్నికైనఉప సర్పంచ్ లు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బక్కయ్యగూడెం కర్నం సరిత, వైకుంఠాపురం నాగెళ్ళ కృష్ణయ్య, దాచారం బొల్లెద్దు రాధాకృష్ణ, పెంచికల్ దిన్న కందుల లలిత, ఎల్లారం జూలకంటి రంగారెడ్డి, కల్లూరు ఉప్పెల్లి మహేష్ బాబు, సోమారం అడపు గోపీనాథ్, ఫత్తెపురం ఆర్ సైదులు, బూర్గులతండా మాలోతు జ్యోతి, పులగంబండ తండా బానోతు మంగ, రోళ్లవారిగూడెం కొల్లూరి లింగయ్య, కందులవారిగూడెం పోలిశెట్టి నాగరాజు, మేడారం పెద్ది సైదులు, జానల్ దిన్న చాడ రామకృష్ణా రెడ్డి, దిర్శించర్ల నన్నెపంగ నరేష్, బోడల్ దిన్న వంగాల మట్టారెడ్డి, చిల్లేపల్లి బొరిగోర్ల సైదులు, లాల్లక్ష్మీపురం ఎదురుగట్ల చిన్నదనమ్మ. ముకుందాపురం మండలి నాగయ్యను ఎన్నుకొన్నారు.

## హోమియోపతి మెడికల్ కాలేజీ క్యాంప్ విజయవంతం



రాజాపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త :

హంస హోమియోపతి మెడికల్ కాలజ్, హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం రాజపేట గ్రామంలో జరిగిన మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది . ఈ కార్యక్రమానికి ఎండి డాక్టర్ ఉమేష్ ఎక్కలదేవి పాల్గొని వివిధ రకాల వ్యాధులకు చెందిన 500 మంది రోగులకు ఉచితంగా సలహాలు, హోమియో మందుల పంపిణీ, రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు చేశారు. ప్రత్యేక వైద్య నిపుణుల బృందం చే పరీక్షలు నిర్వహించారు. రెండు రోజులుగా వైద్య విద్యార్థులచే ఇంటింటి సర్వే నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కోయ మధు, ఉప సర్పంచ్ నమిల కేదారి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పెద్దలు ఎర్రగోకుల జస్వంత్, రేగు సిద్ధులు, గుర్రం నరసింహులు, ఎర్రగోకుల నాగార్జున, శంకర్, సంపత్ పలువురు పెద్దలు పాల్గొన్నారు. రాజపేటలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు చెప్పారు. డా. శ్రీనివాస్ బాబు, డా. మస్తాన్ వాలీ, డా. నిరీక్షణ, డా. సరిత, డా. శ్వేతల, 100 కు పైగా పిజి విద్యార్థులు, ఇంటర్న్లు, ఫైనల్ ఇయర్ విద్యార్థులు సేవలు అందించారు. రాజపేట గ్రామానికి చెందిన డా. ఉమేష్ ఎక్కలదేవి, తన మిత్రుడు వుప్పల రమేష్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. మెడికల్ క్యాంప్ సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను కొనసాగిస్తామని తెలిపారు.

# సిపిఐ సర్పంచ్ అభ్యర్థి పరాజయానికి గల కారణాలపై సమీక్ష

మర్రిగూడ, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):

కుదాబక్షపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎర్రజాల మహేందర్ సుజాత పరాజయానికి గల కారణాలపై సమీక్షా సమావేశం (రివ్యూ మీటింగ్) నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ నాయకులు, బూడిద సురేష్, పార్టీ కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొని ఎన్నికల సమయంలో జరిగిన లోపాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ప్రజల్లోకి పార్టీ సందేశం సమర్థవంతంగా చేరకపోవడం, ప్రచార వ్యూహాల్లో బలహీనతలు, స్థానిక సమస్యలపై తగిన స్థాయిలో స్పందించలేకపోవడం వంటి అంశాలను సమీక్షించారు. అలాగే ప్రత్యర్థి పార్టీల ప్రభావం,



ఓటర్లలో ఏర్పడిన అపోహలు, చివరి దశలో సమన్వయ లోపం వంటి అంశాలు కూడా పరాజయానికి దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలని, యువతను మరియు మహిళలను ఉద్యమాల్లో



చురుకుగా భాగస్వాములను చేయాలని నిర్ణయించారు. ఇలాంటి సమీక్షా సమావేశాలు పార్టీ బలపాటుకు, రాబోయే ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని తిరిగి సంపాదించేందుకు దోహదపడతాయని సిపిఐ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కొండమల్లేపల్లిలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్....

**అత్యధికంగా గెలుపొందిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు**

కొండమల్లేపల్లి, 18డిసెంబర్, ప్రభాతవార్త:

మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కొండమల్లేపల్లిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉండగా, అందులో 7 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 20గ్రామపంచాయతీలలో ఎన్నికలు జరుగగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు 15మంది, బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు ముగ్గురు, ఇండిపెంట్ అభ్యర్థులు ఇద్దరు సర్పంచ్లుగా గెలుపొందారు. కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు పసునూరి యుగంధర్‌రెడ్డి, గుర్రపు తండా సేవ నాయక్, కేశ్యతండా రమావత్ రాజు నాయక్, రమావత్‌తండా రమావత్ మోతీలాల్, పెండ్లిపాకల బోయిని శేఖర్, కొర్రోనిబావి తండా కొర్ర బుజ్జి లక్ష్మణ్, ధన్జిలాల్ తండా రామావత్ రాము, గుడితండా నేనావత్ కృష్ణనాయక్, చెన్నంనేనిపల్లి కె. శ్రీపతి, గుమ్మడవల్లి ఆదిరాల సుమలత, ధోనియాల ఇరిగి రామకృష్ణ, కొలుముంతల్ పహాడ్ రమావత్ సరస్వతి, వద్యా తండా నేనావత్ లక్ష్మి, సర్దార్, వర్ధమానిగూడెం మూడవత్ ప్రణీత మంతు నాయక్ గెలుపొందారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు కొత్తబావి జబ్బు జంగమ్మ యాదయ్యయాదవ్, గౌరికుంట తండా రమావత్ రాజేశ్వరి, చెన్నారం రమావత్ తులిసిరామ్ నాయక్, చింతకుంట్లతండా కావటి వెంకటేష్ గెలుపొందారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు గన్య నాయక్‌తండా గ్రామపంచాయతీ అభ్యర్థి రమావత్ గోజి, చింతచెట్టుతండా గ్రామపంచాయతీలో నేనావత్ రమేష్ గెలుపొందారు.

## చిన్నమునగాల ఉపసర్పంచ్ గా మోనిక

కొణిజర్ల డిసెంబర్ 18 ప్రభాత వార్త :

చిన్నమునగాల గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా పాపగంటి మోనిక గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైనది. గురువారం పంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి దొడ్డిగార్ల అబ్రహం, పంచాయతీ కార్యదర్శి చిట్టెమ్మ ఎన్నిక కమిషన్ నిబంధనల మేరకు, ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మొదటి వార్డు సభ్యురాలు పాపగంటి మోనిక ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**82 మందికి షోకాజు నోటీసులు జారీ**

**జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:







యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై జిల్లా కలెక్టర్ హనుమంత రావు కఠిన చర్యలు తీసుకున్నారు. గురువారం కలెక్టర్ మూడు గంటలపాటు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.విధులకు సమయానికి హాజరుకాని 63 మంది సిబ్బందికి, పూర్తిగా గైర్హాజరైన 19 మందికి మొత్తం 82 మందిపై షోకాజు నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉండటంపై సంబంధిత కాంట్రాక్టర్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా ఆసుపత్రిలో శానిటేషన్ సరిగా లేకపోవడంపై సంబంధిత శానిటేషన్ సిబ్బందిపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తనిఖీలో భాగంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి, రోగులతో నేరుగా మాట్లాడారు. డాక్టర్లు, సిబ్బంది సమయానికి వైద్య సేవలు అందిస్తున్నారా అనే విషయాన్ని తెలుసుకున్నారు. ఎస్ఎన్‌సీయూ, పీడియాట్రిక్, డెలివరీ, పోస్ట్ డెలివరీ విభాగాల పనితీరును పరిశీలించారు.మేల్, ఫీమేల్ ఇన్‌పేషెంట్ వార్డుల్లో రోగులతో మాట్లాడి వారు ఎందుకు అడ్మిట్ అయ్యారో, చికిత్స ఎలా జరుగుతోందో డాక్టర్లను ప్రశ్నించారు. రోగులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై కూడా ఆరా తీశారు.ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ వైద్యులు సమయానికి వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల డెలివరీ అయిన గర్భిణీలతో మాట్లాడుతూ డాక్టర్లు సక్రమంగా పరీక్షలు చేస్తున్నారా, టీకాలు వేస్తున్నారా అనే వివరాలను తెలుసుకున్నారు.ఓపీ సమయంలో ఎంతమంది డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారనే అంశంపై కలెక్టర్ ప్రశ్నించారు. డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్‌కు మొబైల్ యాప్

మోతె, డిసెంబర్ 18 ప్రభాత వార్త..



ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ మొబైల్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అరుణ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎరువుల డీలర్లతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు.ఈ యాప్ ద్వారా జిల్లాస్థాయిలో యూరియా లభ్యత, సమీప డీలర్ల వద్ద ఉన్న నిల్వల వివరాలను రైతులు తెలుసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ పూర్తైన అనంతరం బుకింగ్ ఐడి లభిస్తుందని, ఆ ఐడి చూపించి యూరియా పొందవచ్చని వివరించారు. రైతులు తమకు అనుకూలమైన డీలర్‌ను ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉందన్నారు.ఆధార్ ధ్రువీకరణతో పాటు భూమి యజమాని వివరాలు నమోదు చేసి కౌలు రైతులు కూడా యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ వినియోగంలో సందేహాలుంటే వ్యవసాయ విస్తరణ అధికారులు సహాయం అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రూప్సీ, ప్రియాంకతో పాటు మండల ఫెర్టిలైజర్స్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తాం

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద ర్ రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో గెలుపొంది కాషాయ జెండాను ఎగుర వేస్తామని బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎన్. రామచంద ర్ రావు ధీమా వ్యక్తం చేశారు .ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లుగా గెలుపొందిన భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విజయాలు బీజేపీ కార్యకర్తల కష్టానికి, వారి అంకితభావానికి, అలాగే గ్రామీణాభివృద్ధి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతపై ప్రజలు పెట్టుకున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.గ్రామస్థాయి నుంచే బీజేపీ సంస్థ మరింత బలోపేతం అవుతోందని, 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని ప్రతి ఇంటి దాకా తీసుకెళ్లే దిశగా ఈ విజయాలు బలమైన, స్థిరమైన పునాదిని వేస్తున్నాయని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు రాష్ట్ర బీజేపీ తరపున శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్ల పోటీ చేయలేకపోయినా, పోటీ చేసిన ప్రాంతాల్లో బీజేపీకి గణనీయమైన ఫలితాలు వచ్చాయని చెప్పారు.కొన్ని ప్రాంతాల్లో స్థానిక నాయకుల బెదిరింపులు, ఒత్తిళ్లు ఎదురైనా ప్రజలు ధైర్యంగా బీజేపీకి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వెయ్యి మంది సర్పంచులు, 1200 మంది ఉపసర్పంచులు, 10 వేలకుపైగా వార్డు మెంబర్లు బీజేపీ తరపున గెలుపొందారని తెలిపారు.గతంలో బీజేపీ నగరాలకే పరిమితమైన పార్టీ అనే విమర్శలకు, గ్రామీణ ప్రాంతాల్లో వస్తున్న ఈ విజయాలే గట్టి సమాధానమని రాంచందర్ రావు అన్నారు. 2019లో 163 స్థానాల్లో గెలిచిన బీజేపీ, ఇప్పుడు "పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు" పోటీ చేసి సుమారు వెయ్యి సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించిందని చెప్పారు.రాబోయే రోజుల్లో అధికారమే లక్ష్యంగా గ్రామాల్లో బీజేపీ మరింత బలపడుతుందని, 2028లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అనే పూర్తి విశ్వాసం ఉందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగం, డబ్బు, పోలీసు ఒత్తిళ్లతో నామినేషన్లు వేయనివ్వలేదని ఆరోపించారు. అప్పట్లో 8 వేల సర్పంచుల నుంచి 2 వేల వరకు సంఖ్య పడిపోవడమే ఆ పార్టీ గ్రాఫ్ దిగజారినదానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.భువనగిరి మండలంతో పాటు జిల్లాలోని ప్రధాన గ్రామపంచాయతీల్లో బీజేపీ తరపున సర్పంచులు, అధిక సంఖ్యలో ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు గెలుపొందారని తెలిపారు.గ్రామీణాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, ఆయుష్మాన్ భారత్, హర్ ఘర్ నల్, గ్రామీణ రోడ్ల అభివృద్ధి వంటి పథకాల ద్వారా భారీగా నిధులు కేటాయిస్తోందన్నారు. ఉచిత బియ్యం, ధాన్యం కొనుగోలు, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు పూర్తిగా



కేంద్ర ప్రభుత్వమే అమలు చేస్తోందని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరం అని, రానున్న కాలంలో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పొత్తంశెట్టి రవీందర్, పడాల శ్రీనివాస్ , వట్టిపల్లి శ్రీనివాస, జిల్లా ఇంచార్జి శ్రీ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మందపైకి దూసుకెళ్లిన బొలెరో వాహనం ॥ గొర్రెలు మృతి

**మరో 20 గొర్రెలకు గాయాలు**



**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 18:**

గొర్రెల మందపైకి బొలెరో వాహనం దూసుకెళ్లడంతో 11 గొర్రెలు మృతి చెందగా మరో 20 గొర్రెలకు తీవ్ర గాయాలైన సంఘటన అనుముల మండలం ఈశ్వర్ నగర్ సమీపంలోని రైస్ మిల్లు వద్ద గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్ల ప్రాంతానికి చెందిన సీత లచ్చయ్య, బొమ్మ కొండలు మరికొంతమంది గొర్రెల కాపరులు గొర్రెలను మేపుకునేందుకు అనుముల మండలం పరిధిలోని ఈశ్వర్ నగర్ వద్దకు చేరుకున్నారు. గురువారం తెల్లవారుజామున గొర్రెలను తోలుకొని అనుముల నుండి పెద్దగూడెం స్టేజి వైపు వెళుతుండగా హాలియా వైపు వస్తున్న ఒక బొలెరో వాహనం అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ గొర్రెల మందను ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో 11 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో 20 గొర్రెలకు గాయాలైనట్లు ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి శారీరక గాయాలు కాలేదని, ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా పారిపోయినట్లు ఫిర్యాదులు పేర్కొన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని ఫలాలు వాడిన వాహనం డ్రైవర్ను గుర్తించేందుకు చర్యలు చేపడుతున్నట్లు హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు. ప్రమాదాలకు కారణమయ్యే అతివేగం నిర్లక్ష్య డ్రైవింగ్ పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గొర్రెల కాపరుల సంఘం నాయకుల పరామర్శ: బొలెరో ఆనంద్ ఢీకొని గొర్రెలు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న హాలియా గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని వారిని పరామర్శించారు. ప్రమాణ కారమైన వాహనంపై వెంటనే విచారణ చేసి గొర్రె కాపర్లకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట గొర్ల కాపరుల సంఘం నాయకులు బూడిద గోవింద యాదవ్, తొడదల రాజశేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారు.